http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

శనివారం 23 ఆగస్టు 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



ఇది కదా నాయకత్వం అంటే..

## ఇది కదా ముందు చూపు అంటే..!!

- ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది
- ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు
- నాడు సీఎం కేసీఆర్ సారథ్యంలో.. యూరియాను ట్రైంకు తెప్పించడానికి ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు చేసేవారు.

# ఆర్థిక ప్రణాళికల్లో తెలంగాణ టాప్

- అనూహ్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా ప్రణాళికలకు ప్రాధాన్యం
- జీవిత బీమా అనేది పొదుపు, రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని రాష్ట్రంలో 100 శాతం అవగాహన
- వచ్చే 3 నెలల్లో జీవిత బీమా కొనాలని 38 శాతం మంది భావిస్తున్నారు
- 87% మంది పొదుపు ప్లాన్లను పరిగణనలోకి తీసుకుంటున్నారు
- ఇవి గ్యారంటీడ్ లంప్‌సమ్ లేదా నెలవారీ ఆదాయాన్ని అందించే ప్లాన్లు




హైదరాబాద్

దీర్ఘకాలిక ఆర్థిక ప్రణాళికలు వేసుకోవడంలో తెలంగాణ ప్రజలు ముందుంటున్నారని ఇన్సూరెన్స్ ఎవేర్‌నెస్ కమిటీ (ఐఏసీ–లైఫ్), ఐఎంఆర్‌బీ కాంటార్ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. దీని ప్రకారం రాష్ట్రంలో 94 శాతం మంది జీవితంలో తలెత్తే అనూహ్య పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తుగా ప్రణాళికలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. జీవిత బీమా అనేది పొదుపు, రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని రాష్ట్రంలో 100 శాతం అవగాహన ఉంది. వచ్చే 3 నెలల్లో జీవిత బీమా కొనాలని 38 శాతం మంది భావిస్తున్నారు. సబ్‌సే పెహ్లే లైఫ్ ఇన్సూరెన్స్ 2.0 ప్రచారానికి - మిగతా3లో



## ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?

- క్రిమినల్ నేతల బిల్లుపై ప్రధాని మోదీ
- అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని రూపొందించింది
- ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారు
- ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుంది



## జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా?


- అప్పుడు కేజ్రీవాల్ రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు వచ్చేది కాదు
- కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు.
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా

## నేను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడిని..



- జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతా
- తాను బీజేపీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో చేతులు కలిపే ప్రసక్తే లేదు
- ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న తాను, ఒక మూలస్తంభంలా అండగా నిలుస్తా
- బీజేపీలో చేరతాడన్న ప్రచారానికి బ్రేక్ వేసిన డీకే

## పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన..



- గోడ దూకి లోపలికి వెళ్లిన చొరబాటుదారుడు
- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం
- జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి

## పదేళ్లలో భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు

- కర్ణాటక సీఎం సిద్ధరామయ్య
- భాజపా నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని
- 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట.. అదే ఏడాది జరిగిన జోధ్‌పూర్ తొక్కిసలాట
- కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదు



## 1000 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్

### 31 అర్ధరాత్రి నుంచి రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ సేవలు బంద్

- రాష్ట్రంలోని దవాఖానల్లో ఈ నెలాఖరు నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోనున్నాయి
- గత ఏడాది కాలంగా బిల్లులు చెల్లించపోవడంతో రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి.
- రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద 471 ప్రైవేటు హాస్పిటళ్లు ఉన్నాయి
- వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాలి
- పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించాలి
- తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) వెల్లడి

హైదరాబాద్

రాష్ట్రంలోని దవాఖానల్లో ఈ నెలాఖరు నుంచి ఆరోగ్య శ్రీ సేవలు నిలిచిపోనున్నాయి. గత ఏడాది కాలంగా బిల్లులు చెల్లించపోవడంతో రూ.1000 కోట్లకు పైగా బకాయిలు పేరుకుపోయాయి. పది రోజుల్లో బకాయిలు చెల్లించడంతో పాటు వైద్య సేవలకు నిర్ణయించిన ధరలను ప్రభుత్వం పునఃసమీక్షించకపోతే ఈ నెల 31 అర్ధరాత్రి నుంచి ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేయాలని నిర్ణయించినట్లు తెలంగాణ ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ (తన్హా) వెల్లడించింది. ప్రభుత్వం గత జనవరిలో ఇచ్చిన హామీల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో ఈమేరకు నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఇప్పటికే - మిగతా3లో



## చోద్యం చూస్తున్నారా?

- 'బీహార్ ఓట్ల తొలగింపు'లో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం
- ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదే
- కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు
- బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి.

## క్రీడా కార్యక్రమాల్లో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయాలి

- జాతీయ క్రీడ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి
- సమాజానికి చేరువయ్యే విధంగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలి
- క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



హైదరాబాద్

శనివారం నుండి తొమ్మిది రోజులపాటు జాతీయ క్రీడా ఉత్సవాలలో క్రీడాకారులు క్రీడాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి క్రీడా శాఖ అధికారులను ఆదేశించారు. ఈరోజు రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసిక్రీడా శాఖ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశంలో ఏ రాష్ట్రం నిర్వహించినంత ఉత్సాహభ రితంగా జాతీయ క్రీడ వేడుకలను 9 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని దానికి అనుగుణంగా అందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములయ్యే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన - మిగతా3లో

# ప్రభుత్వాన్ని జైలు నుంచి నడిపిస్తారా?

**గయా:** రాజ్యాంగంలో 130వ అధికరణకు సవరణ బిల్లుపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. నేరారోపణలు ఎదుర్కొన్న నేతలు ఎంజాయ్ చేస్తూ జైలు నుంచి ఆర్డర్లు పాస్ చేసే రోజులు పోయాయి. ఇకపై ఎంతటి నేతైనా 30 రోజులు జైలు శిక్షను అనుభవిస్తే సదరు నేత పదవి కోల్పోనున్నారని స్పష్టం చేశారు. త్వరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారమే లక్ష్యంగా కేంద్రం పావులు కుదపుతోంది. ఇందులో భాగంగా బీహార్‌లోని గయలో శుక్రవారం ప్రధాని మోదీ రూ.13వేల కోట్ల విలువైన ప్రాజెక్ట్‌లకు ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేశారు. జైలు నుంచి ఎందుకు ప్రభుత్వాన్ని నడపాలి అని ఆయన ప్రశ్నించారు. జైలు పాలైన పీఎం, సీఎం, మంత్రులెవరైనా.. తమ పదువులు కోల్పోయే రీతిలో ఇటీవల పార్లమెంట్‌లో ప్రభుత్వం బిల్లును ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. ఆ రాజ్యాంగ సవరణ బిల్లును ఉద్దేశిస్తూ మోదీ వ్యాఖ్యలు చేశారు. ఒకవేళ ప్రభుత్వ ఉద్యోగిని 50 గంటల పాటు జైలులో వేస్తే, అప్పుడు ఆ వ్యక్తి తన ఉద్యోగాన్ని కోల్పోతున్నాడని, అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా .. జాబ్ పోతోందన్నారు. కానీ సీఎం, మంత్రులు.. జైలులోనే ఉంటూ ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కొందరు జైలు నుంచే ఫైళ్లపై సంతకాలు చేసేవారని, జైలు



నుంచే ప్రభుత్వ ఆదేశాలు ఇచ్చేవారన్నారు. ఒకవేళ ప్రజానేతకు అటువంటి వ్యక్తిత్వం ఉంటే, అప్పుడు మనం అవినీతిని ఎలా ఎదుర్కొంటామని ప్రధాని ప్రశ్నించారు. అవినీతికి వ్యతిరేకంగా ఎన్డీఏ ప్రభుత్వం చట్టాన్ని తయారు చేసిందన్నారు. ఆ చట్ట పరిధిలోకి ప్రధానమంత్రి కూడా వస్తారని మోదీ అన్నారు. ఒకవేళ ఆ చట్టం ఆమోదం పొందితే, అప్పుడు జైలులో ఉన్న ప్రధాని అయినా, సీఎం అయినా.. 31వ రోజు తన పదవిని కోల్పోవాల్సి వస్తుందన్నారు.

ప్రధానమంత్రి ఆవాస యోజన పథకం కింద కట్టిన ఇండ్లకు ఇవాళ గృహ ప్రవేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గయాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. గ్రామీణ పథకం కింద 12 వేల మంది లబ్ధిదారులు, అర్బన్ పథకం కింద 4వేల మంది లబ్ధిదారులు ఉన్నారు. వారిని ఉద్దేశించి మోదీ మాట్లాడుతూ.. బీహార్‌ను కీర్తించారు. చాణక్యుడు, చంద్రగుప్తుడు.. ఏలిన ప్రదేశం ఇది అన్నారు. అన్ని సమయాల్లోనూ దేశానికి వెన్నుముకగా బీహార్ నిలిచిందన్నారు. ఇక్కడ తీసుకున్న దీక్షలు ఈ దేశాన్ని బలోపేతం చేశాయన్నారు. వృధా కాలేదన్నారు. పెహల్గామ్ ఉగ్రదాడి జరిగిన సమయంలో ఉగ్రవాదులను అణిచివేస్తామని ఇక్కడ నుంచే పేర్కొన్నట్లు చెప్పారు. ఆ శపథం తీరిందని, ప్రపంచం కూడా ప్రత్యక్షంగా చూసిందన్నారు.

ఆర్జేడీ పాలన సమయంలో గయాజీ లాంటి పట్టణాలు చీకట్లోకి వెళ్లినట్లు మోదీ ఆరోపించారు. ఎన్నో తరాల ఇక్కడ నుంచి వలస వెళ్లినట్లు చెప్పారు. బీహారీ ప్రజలను ఆర్జేడీ కేవలం ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తోందన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాలు, బాధలు, గౌరవమర్యాదల గురించి విపక్షాలు ఆలోచించడం లేదన్నారు. బీహారీ యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఎన్డీఏ సర్కారు తీవ్రంగా ప్రయత్నిస్తోందని, స్థానిక యువత ఇక్కడే తమ పేరెంట్స్‌తో ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు.

# నేను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడిని..

కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ గురువారం అసెంబ్లీలో 'నమస్తే సద వత్సలే మాతృభూమి' అంటూ ఆరెస్సెస్ గీతాన్ని ఆలపించాడు. దాంతో ఆయన బీజేపీలో చేరతారనే ప్రచారం జోరందుకుంది. ఈ క్రమంలో డీకే ఆ ప్రచారానికి తెరదించారు. తాను పుట్టుకతోనే కాంగ్రెస్ వాడినని, జీవితాంతం ఆ పార్టీలోనే కొనసాగుతానని స్పష్టంచేశారు. డీకే శివకుమార్ శుక్రవారం విధానసౌధలో మీడియాతో మాట్లాడుతూ.. తాను బీజేపీ లేదా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) తో చేతులు కలిపే ప్రసక్తే లేదని అన్నారు. తాను నికార్సయిన కాంగ్రెస్ వాడినని వ్యాఖ్యానించారు. తన జీవితం, తన రక్తం అన్నీ కాంగ్రెస్ పార్టీకే అంకితమని చెప్పారు. ప్రస్తుతం పార్టీని నడిపిస్తున్న తాను, ఒక మూలస్తంభంలా అండగా నిలుస్తానని అన్నారు.

ఆరెస్సెస్ గీతం పాడటం గురించి ప్రశ్నించగా.. తాను జనతాదళ్, బీజేపీ గురించి ఎలా అధ్యయనం చేశానో, అలాగే



ఆర్ఎస్ఎస్ గురించి కూడా తెలుసుకున్నానని డీకే శివకుమార్ చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీపై తనకు అవగాహన ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తాలూకా, జిల్లా కేంద్రాల్లో విద్యాసంస్థలను ఏర్పాటు చేస్తూ ఆర్ఎస్ఎస్ తనను ఎలా బలోపేతం చేసుకుంటుందో తనకు తెలుసని చెప్పారు. రాజకీయంగా తమ మధ్య భేదాభిప్రాయాలు ఉండవచ్చునని, కానీ ఒక నాయకుడిగా తన ప్రత్యర్థుల్లో ఎవరు తనకు మిత్రులో, ఎవరు తనకు శత్రువులో తెలుసుకోకుండా ఉండలేను కదా?' అన్నారు. అందుకే తాను ఆర్ఎస్ఎస్ చరిత్రను కూడా చదివానని, కొన్నిసార్లు మన ప్రత్యర్థుల్లో కూడా కొన్ని మంచి లక్షణాలు ఉంటాయని, వాటిని మనం గమనించాలని, తాను అదే చేశానని డీకే శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా బీజేపీ నేతల ధర్మస్థల యాత్రపై స్పందిస్తూ.. బీజేపీ ఒక బలహీనపడిన శక్తని, వారు చేస్తున్నదంతా కేవలం రాజకీయమేనని విమర్శించారు. అయితే బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోష్‌పై ఆరోపణలు చేసిన కార్యకర్త మహేశ్ శెట్టి తిమరోడి అరెస్టును ఆయన సమర్థించారు. రాజకీయాల్లో ఆధారాలు లేకుండా నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని డీకే అన్నారు. ప్రత్యర్థులైనా సరే వారి ఆత్మగౌరవానికి భంగం కలగకూడదని చెప్పారు. ఈ రోజు వారిపై మాట్లాడిన వారు, రేపు మనపై

# పదేళ్లలో భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాటలు

**ఇంటర్నెట్‌డెస్క్:** ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన తీవ్ర విమర్శలకు దారితీసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడంపై శుక్రవారం జరిగిన అసెంబ్లీలో సీఎం సిద్ధరామయ్య స్పందించారు. ప్రతిపక్షాల విమర్శలను తోసిపుచ్చుతూ భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ అటువంటి ఘటనలు జరిగాయని పేర్కొన్నారు. పదేళ్లలో.. భాజపా పాలిత రాష్ట్రాల్లో 20 తొక్కిసలాట ఘటనలు జరిగాయని.. భాజపా నేతలు వాటిపై ఎందుకు స్పందించట్లేదని ప్రశ్నించారు. 2008 హిమాచల్ ప్రదేశ్‌లోని నైనాదేవి ఆలయంలో తొక్కిసలాట, అదే ఏడాది జరిగిన జోధ్‌పుర్ తొక్కిసలాట, 2021లో హరిద్వార్, 2013 రతన్‌గఢ్, 2023లో మధ్యప్రదేశ్, 2024 హాథ్రస్ వంటి ఘటనల్లో జరిగిన తొక్కిసలాటల్లో వందలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోయినప్పుడు భాజపా నేతలు ఏం చేశారని సిద్ధరామయ్య ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ ఏడాది జనవరిలో



ప్రయాగ్‌రాజ్‌లో నిర్వహించిన కుంభమేళాలో తొక్కిసలాట జరిగి 39 మంది ప్రాణాలు కోల్పోతే ఆ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మృతుల వివరాలు కూడా వెల్లడించలేదన్నారు. ఐపీఎల్ మ్యాచ్‌లో ఆర్సీబీ విజయం సాధించడాన్ని గర్వంగా భావించి పెద్దమొత్తంలో అభిమానులు రావడంతో చిన్నస్వామి స్టేడియంలో దుర్ఘటన జరిగిందన్నారు. ఒక్కోసారి ప్రజల అంచనాలకు తలవంచాల్సి వస్తుంది కాబట్టి తాము కూడా విజయోత్సవంలో పాల్గొన్నామన్నారు. జూన్‌లో చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాటలో 11 మంది మృతి చెందగా.. 50 మందికి పైగా గాయపడిన ఘటన విషాదం రేపిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం జ్యుడీషియల్ కమిషన్‌ను ఏర్పాటుచేసింది. ఈ కమిషన్ పలువురు ప్రత్యక్ష సాక్షులు, క్రికెట్ సంఘం అధికారులు, పోలీస్ అధికారుల వాంగ్మూలాలు రికార్డు చేసింది. అయితే ఆర్సీబీ విజయోత్సవ ఈవెంట్‌లో భాగంగా తీవ్ర భద్రతా వైఫల్యం కనిపించిందని గుర్తించింది. స్టేడియం లోపల కేవలం 79 మంది పోలీసులను మాత్రమే మోహరించారని, ఘటనా స్థలం వద్ద అంబులెన్స్‌లు లేవని చెప్పింది. ఇందులో పోలీసు యంత్రాంగం వైఫల్యం స్పష్టంగా ఉందని నివేదికలో కమిషన్ వెల్లడించింది. ఇప్పటికే ఆర్సీబీ, కర్ణాటక క్రికెట్ బోర్డు, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థపై పలు ఎఫ్ఐఆర్‌లు నమోదయ్యాయి. కర్ణాటక హైకోర్టు కూడా ఈ కేసును విచారిస్తోంది.

# చోద్యం చూస్తున్నారా?

బీహార్ ఓటర్ల తొలగింపు వ్యవహారంలో రాజకీయ పార్టీలపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రాజకీయ పార్టీలు.. ముఖ్యంగా ప్రతిపక్షాలు ఈ అంశంపై ప్రజల తరపున స్పందించడంలో ఘోరంగా విఫలమయ్యాయని కోర్టు అభిప్రాయపడింది. బీహార్‌లో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు జాబితా నుంచి తొలగించబడిన అంశంపై శుక్రవారం సుప్రీం కోర్టు విచారణ జరిపింది. తాజాగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ అంశంపై కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. అందులో.. ఎన్నికల సంఘం బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను చేపట్టింది. ఇందులో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఈ అంశంపై ప్రజల్లో తీవ్ర విమర్శలు ఉన్నప్పటికీ, ఏ ప్రధాన రాజకీయ పార్టీ కూడా అభ్యంతరాలుగానీ, ఫిర్యాదు గానీ చేయలేదు అని ఈసీ పేర్కొంది.

ఈ క్రమంలో పార్టీల నిష్క్రియతపై సర్వోన్నత న్యాయస్థానం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. "మీరు ఏమి చేస్తున్నారు?.. చోద్యం చూస్తున్నారా? అంటూ రాజకీయ పార్టీలను, ప్రత్యేకించి విపక్షాలను ప్రశ్నించింది. ప్రజల హక్కులను కాపాడే బాధ్యత రాజకీయ పార్టీలదేనని.. కానీ ప్రతిస్పందించడంలో వాళ్లు విఫలమయ్యారు వ్యాఖ్యానించింది. బూత్ స్థాయి ఏజెంట్లు నియమించిన తర్వాత కూడా రాజకీయ పార్టీలు ప్రజలకు సహాయం చేయడంలో విఫలమయ్యాయి. అసలు రాజకీయ నాయకులు ప్రజలకు ఎందుకు దూరంగా ఉన్నారు? అని నిలదీసింది. ఈ కేసులో 12 ప్రధాన రాజకీయ పార్టీలను ఇంప్లీడ్(పక్షాలుగా చేరుస్తూ) చేస్తూ.. పార్టీలు తమ కార్యకర్తలకు ఓటర్ల ఫిర్యాదులు నమోదు చేయడంలో సహాయం చేయాలని.. %జుజ×%





సూచించిన 11 పత్రాలు లేదంటే ఆధార్ కార్డు ఆధారంగా ఫిర్యాదు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

బీహార్‌లో 65 లక్షల ఓటర్ల తొలగింపుపై ఈసీ అఫిడవిట్‌లో పేర్కొన్న విషయాలు.. ఆగస్టు 1న విడుదలైన ముసాయిదా ఓటర్ల జాబితాలో చేర్చబడని 65 లక్షల మంది ఓటర్ల వివరాలు రాష్ట్రంలోని 38 జిల్లాల ఎన్నికల అధికారుల వెబ్‌సైట్లలో ప్రచురించాం మరణాలు, ఇతర ప్రాంతాలకు వలస, డూప్లికేట్ నమోదు కారణాలతో తొలగింపు ప్రక్రియ కొనసాగింది భౌతిక ప్రతులను పంచాయతీ భవనాలు, బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించబడ్డాయి. ప్రచారం కోసం పత్రికలు, రేడియో, టీవీ, సోషల్ మీడియా ద్వారా ప్రకటనలు విడుదల చేశాం. ఈ చర్యలు ఆగస్టు 14న సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు చేపట్టబడ్డాయి

**బిహార్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణపై సుప్రీంకోర్టు విచారణ**


బీహార్‌లో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో 65 లక్షల మంది ఓటర్ల పేర్లు ముసాయిదా ఓటర్ల జాబితా నుంచి తొలగించబడ్డాయి. ఎందుకు తొలగించారో.. ప్రజలకు తెలుసుకునే హక్కు ఉంది. ఓటర్ల విశ్వాసాన్ని పొందాలంటే పూర్తి పారదర్శకత అవసరం. తొలగించిన ఓటర్ల బూత్‌వారీగా జాబితా.. తొలగింపు కారణాలతో సహా.. జిల్లా స్థాయిలో పంచాయతీ కార్యాలయాల్లో అలాగే ఆధికారిక వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంచాలని ఆదేశించింది. అదే సమయంలో.. ఆధార్ కార్డును గుర్తింపు పత్రంగా ఉపయోగించవచ్చు అని కోర్టు గత ఆదేశాల్లో స్పష్టం చేసింది.

## జర్నలిస్టుల రైల్వే పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చిన కేంద్ర మంత్రి**

**న్యూఢిల్లీ :** కోవిడ్ సమయంలో నిలిపివేసిన జర్నలిస్ట్ పాసుల పునరుద్ధరణకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాల సందర్భంగా జర్నలిస్టులకు రైల్వే పాసుల సౌకర్యం పునరుద్ధరించాలనే అంశంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ లోక్‌సభలో అడిగిన ప్రశ్నకు రైల్వేలు, సమాచార, ప్రసారం, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారం లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు.భారతీయ రైల్వేలు సమాజంలోని అన్ని వర్గాలకు సరసమైన సేవలను అందించడానికి కృషి చేస్తుందని, 2023-24 సంవత్సరంలో ప్రయాణికుల టిక్కెట్లపై రూ. 60,466 కోట్ల రాయితీ అందించామని, రైల్వేలో ప్రయాణించే ప్రతి ఒక్కరికీ సగటున 45 శాతం రాయితీకి సమానం అని, రూ.100 ఖర్చవుతున్న సేవను కేవలం రూ.55కే ప్రయాణికులకు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. ఈ రాయితీతో పాటు, 4 వర్గాల దివ్యాంగులకు, 11 వర్గాల రోగులకు, 8 వర్గాల విద్యార్థులకు ప్రత్యేక రాయితీలు కొనసాగుతున్నాయని, జర్నలిస్టుల రైల్వే పాస్ సౌకర్యం నిలిపివేతపై పలు సంఘాలు, వ్యక్తుల నుంచి ప్రతిపాదనలు, విజ్ఞప్తులు రైల్వేలకు చేరుతున్నాయని, ఫిర్యాదులు, సూచనలను పరిశీలించి సాధ్యమైన చర్యలు తీసుకుంటామని కేంద్ర మంత్రి బదులిచ్చారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ కోవిడ్-19 మహమ్మారి సమయంలో కీలక పాత్ర పోషించిన జర్నలిస్టులకు రైల్వే పాస్ సౌకర్యం పునరుద్ధరించాలన్న డిమాండ్ న్యాయసమ్మతమైందని, జర్నలిస్టులు ప్రజలకు సమయానుకూలంగా, పారదర్శకంగా సమాచారం చేరవేయడంలో విశేష పాత్ర పోషిస్తున్నారని, ఈ అంశంపై తాను లోక్‌సభలో ప్రశ్నించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవుతుందని తెలిపారు.

## "జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా?



**తిరువనంతపురం:** తప్పు చేస్తే నేతలను పదవుల నుంచి తొలగించే బిల్లును కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. కేరళలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో అమిత్‌షా దీనిపై మాట్లాడారు. భారత్ స్వాతంత్ర్యం పొందిన ఈ 75 ఏళ్లలో ఇలాంటి బిల్లు ఎప్పుడూ రాలేదన్నారు. ఈ చట్టం ఎంత అవసరమో తెలుపుతూ.. దిల్లీ మాజీ సీఎం కేజ్రీవాల్ ప్రస్తావన తీసుకొచ్చారు. కేజ్రీవాల్ సీఎంగా జైలులో ఉంటూనే ప్రభుత్వాన్ని నడిపారని చెప్పారు. "జైలులో ఉండి ప్రభుత్వాన్ని నడిపే సీఎం దేశానికి అవసరమా? నైతికత ఎక్కడుంది? కేజ్రీవాల్ లిక్కర్ పాలసీ కుంభకోణంలో జైలుకు వెళ్లి అక్కడ నుంచి ప్రభుత్వాన్ని నడిపారు. ఇలాంటి పరిస్థితుల్లో రాజ్యాంగ సవరణ చేయాల్సిన అవసరం ఉందా.. లేదా? గతంలో దిల్లీని భాజపా ప్రభుత్వం పాలించింది. కానీ, ఇలాంటి పరిస్థితులు ఎప్పుడూ రాలేదు. కేజ్రీవాల్ అరెస్టైన వెంటనే సీఎం పదవికి రాజీనామా చేసి ఉంటే.. ఇప్పుడు ఈ బిల్లు ప్రవేశపెట్టాల్సిన అవసరం ఉండేది కాదు. ఇలాంటి నిబంధనను రాజ్యాంగం రూపొందించినప్పుడే ఎందుకు పెట్టలేదని ప్రశ్నిస్తున్నారు. భవిష్యత్తులో జైలుకు వెళ్లే వ్యక్తులు ప్రజాప్రతినిధులవుతారని ఆ సమయంలో ఊహించి ఉండకపోవచ్చు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వమైనా, ప్రతిపక్షాలైనా నైతిక బాధ్యత తీసుకోవాలి"అని అమిత్ షా అన్నారు. తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజులపాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రినైనా, కేంద్ర మంత్రినైనా పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును అమిత్ షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. అనంతరం వాటిని సంయుక్త పార్లమెంటరీ కమిటీ పరిశీలనకు పంపారు. కనీసం అయిదేళ్ల శిక్ష పడే నేరానికి పాల్పడి, అరెస్టయి, నెల రోజులు నిర్బంధంలో ఉంటే 31వ రోజున వారి పదవి పోయేలా నిబంధనను ఈ బిల్లులో చేర్చారు. వారంతట వారు రాజీనామా చేయకపోయినా కొత్త నిబంధన ప్రకారం పదవిని కోల్పోతారు.



## పార్లమెంట్ వద్ద భద్రతా ఉల్లంఘన..

**దిల్లీ:** దేశ రాజధాని దిల్లీలో పార్లమెంట్ భవనం వద్ద భద్రతాపరమైన ఉల్లంఘన చోటుచేసుకుంది అత్యంత కట్టుదిట్టమైన భద్రత ఉండే ఆ ప్రాంతంలో ఒక చొరబాటుదారుడు చెట్టు ఎక్కి, గోడ దూకి పార్లమెంట్ ప్రాంగణంలోకి ప్రవేశించాడు. శుక్రవారం ఉదయం 6.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. రైలు భవన్ వైపు నుంచి గోడ దూకి కొత్త పార్లమెంట్ భవనానికి చెందిన గరుడ గేట్ వద్దకు చేరుకున్నాడని అధికారులు తెలిపారు. ఆ చొరబాటుదారుడిని భద్రతా సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం అతడిని విచారిస్తున్నారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ముగిసిన మరుసటిరోజే ఈ ఘటన చోటుచేసుకోవడం గమనార్హం. జులై 21న ఈ సమావేశాలు ప్రారంభమయ్యాయి 2023లో పార్లమెంట్ శీతాకాల సమావేశాల వేళ లోక్‌సభలోకి ఇద్దరు దుండగులు దూసుకొచ్చిన సంగతి తెలిసిందే. పార్లమెంట్‌పై ఉగ్రదాడి జరిగి 22 ఏళ్లు అయిన డిసెంబరు 13న ఆ ఘటన చోటుచేసుకోవడం అప్పట్లో తీవ్ర కలకలం రేపింది. లోక్‌సభలోని పబ్లిక్ గ్యాలరీ వద్ద కూర్చొన్న ఇద్దరు యువకులు సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వదిలి అందరినీ భయభ్రాంతులకు గురిచేశారు. అదే సమయంలో పార్లమెంట్ వెలుపల కూడా ఇద్దరు వ్యక్తులు ఇదేరకమైన నిరసనను చేపట్టారు. ఈ ఘటన తర్వాత పార్లమెంట్‌లో భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు. గతేడాది ఆగస్టులో కూడా ఈతరహా ఉల్లంఘన చోటుచేసుకుంది. ఓ యువకుడు పార్లమెంట్ గోడ దూకి లోపలికి చొరబడేందుకు యత్నించాడు. నిందితుడిని ఉత్తరప్రదేశ్‌కు చెందిన మనీశ్‌గా పోలీసులు గుర్తించారు. అప్పుడు ఆ నిందితుడి వద్ద ఎలాంటి అనుమానాస్పద వస్తువులు లభించలేదు. అతడి మానసిక పరిస్థితి సరిగా లేదని అప్పట్లో పోలీసులు వెల్లడించారు.

ఉత్తర్‌ప్రదేశ్ వ్యక్తిగా గుర్తింపు..

తాజా ఘటనలో పేర్కొన్న నిందితుడిది ఉత్తర్‌ప్రదేశ్. అతడి పేరు రామా అని అధికారులు వెల్లడించారు. 20 ఏళ్ల ఆ వ్యక్తి మానసిక పరిస్థితి సరిగాలేదని ప్రాథమికంగా భావిస్తున్నారు. అయితే అతడు ఏ ఉద్దేశంతో ఇలాంటి చర్యకు పాల్పడ్డాడో

# మార్వాడీ గో బ్యాక్.. ఉద్యమం దారెటు...

**హైదరాబాద్ :** తెలంగాణలో మార్వాడీ వ్యతిరేక ఆందోళనలు, దానిపై విస్తృత చర్చలు జరుగుతున్నాయి. మార్వాడీ వ్యాపారుల వల్ల గ్రామీణ తెలంగాణలోని చిరు వ్యాపారులు నష్టపోతు న్నారంటూ కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదే సమయంలో ఈ ఆందోళన వ్యాపార పరిధిని దాటి రాజకీయ, మత పరమైన అంశంగా మారింది. ఈ క్రమంలో రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణ వ్యాపారులు బంద్ పిలుపునివ్వడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించగా, తరువాత వారు ఆ నిర్ణయాన్ని వెనక్కు తీసుకున్నారు. కొన్నేళ్లుగా సోషల్ మీడియాలో తెలుగునాట గ్రామీణ ప్రాంతాల్లో మార్వాడీ దుకాణాల పెరుగుదల గురించి చర్చ నడుస్తూ ఉండేది. గత మూడు-నాలుగు వారాలుగా అది తీవ్రమైంది. అదే సమయంలో సికింద్రాబాద్‌లో జరిగిన ఓ పార్కింగ్ వివాదంలో మార్వాడీ వ్యక్తులు స్థానికులను కొట్టారని పగిడిపల్లి శ్యాంసన్ అనే ఆందోళనకారుడు ఆరోపణలు చేయడం, పిడమర్తి రవి వంటి ఒకప్పటి తెలంగాణ విద్యార్థి ఉద్యమకారులు ఈ అంశంపై ప్రసంగాలు ఇవ్వడం, వీటికి సంబంధించిన వార్తలను సోషల్ మీడియా వేదికగా కొందరు షేర్ చేయడం.. మార్వాడీలను ఘాటుగా విమర్శిస్తూ గోరేటి రమేశ్ అని వ్యక్తి పాట విడుదల చేయడం.. ఇవన్నీ ఈ చర్చను పెంచాయి. ఆమనగల్లు వ్యాపారుల బంద్ ప్రకటనతో ఇది తారస్థాయికి చేరింది. కాంగ్రెస్, బీజేపీలూ దీనిపై స్పందించాయి. ఆ క్రమంలో అంతే దీటుగా ఈ ఆందోళనలకు వ్యతిరేకంగా, మార్వాడీలకు మద్దతుగా హిందుత్వవాదులు మాట్లాడడం ప్రారంభమైంది హిందుత్వ రాజకీయాలను వ్యతిరేకించే కొందరు మార్వాడీ వ్యతిరేక ఆందోళనలకు మద్దతిస్తున్నారు."స్టాకిస్ట్, డీలర్, రీటెయిలర్.. అన్నీ మార్వాడీలే అయ్యారు. స్థానిక వ్యాపారులు వారితో కష్టంలో, తెలివిలో పోటీ పడగలరు కానీ మోసంలో పడలేరు. సొంత ఊరి కస్టమర్లను మార్వాడీల్లాగా మోసం చేయలేరు. వారి వల్ల ఆర్థిక వ్యవస్థలే దెబ్బతింటున్నాయి" అంటూ మార్వాడీలపై తీవ్రమైన ఆరోపణలు చేశారు ఆమనగల్లు వ్యాపారుల సంఘం అధ్యక్షుడు తిరుపతయ్య. ఆమనగల్లు వ్యాపారుల సంఘం చేసిన ఆరోపణలను స్వతంత్రంగా పరిశీలించలేదు. ఆ ఆరోపణలను మార్వాడీ సంఘాల వారు ఖండించారు. దుకాణాల అద్దెల ధరలు కావాలనే బాగా ఎక్కువ చెల్లిస్తున్నారు. దీంతో చిన్న వ్యాపారులకు దుకాణాలు దొరక్క నష్టపోతున్నారు. స్థానిక వ్యాపారులపై కిరాయి, అద్దెల భారం పెరిగిపోతోంది. వెయ్యి జనాభా ఉండే పల్లెల్లో నాలుగైదు చిన్న చిన్న దుకాణాలు ఉండేచోట, వీరు భారీ హంగులతో షాపులు పెడుతున్నారు. అక్కడ మొదట్లో చవకగా వస్తువులు అమ్మి, ఇతరవ్యాపా రులను దెబ్బతీస్తున్నారు. సప్లై చైన్ మొత్తం వారి వర్గమే ఉండడం వల్ల వారికి వస్తువులు తక్కువకు దొరుకుతాయి. బ్రాండెడ్ లాగానే కనిపించే నకిలీ వస్తువులూ వారు అమ్ముతారు. భారీ ఆర్థిక వనరులతో వ్యాపారాలు ప్రారంభిస్తారు. తక్కువ వనరులతో ప్రారంభించిన చిన్నవ్యాపారులు ఆ పోటీ తట్టుకోలేరు. పద్మశాలీ, కోమటి వారి షాపులు మూతపడుతున్నాయి. అక్కడి పనిచేయడానికి స్థానికులను పెట్టుకోరు. ఫ్యాన్సీ, చెప్పులు, స్టీల్.. ఇలా అన్నిట్లో వారే వస్తున్నారు. కర్ణాటక ఉడుపి హోటెళ్లున్నాయి. ఇక్కడ తమిళనాడు వారు ముగ్గురు వ్యాపారం చేస్తున్నారు. వారెవరితోనూ మాకు సమస్య లేదు. అమంగల్ పట్టణ పరిధిలో 230 షాపులు స్థానికులు నిర్వహిస్తుంటే, 12 మార్వాడీలు నిర్వహిస్తున్నారు. కానీ ఆమనగల్లు చుట్టుపక్కల తలకొండపల్లిలో ఆరు షాపులు, చిన్న గ్రామం గట్టి పిలకల్‌లో 4 షాపులు, సంద్రగనంలో 3 షాపులు, పడకల్‌లో 3 షాపులు, కేశంపేటలో 8 షాపులు మార్వాడీలు పెట్టారు. ఇవన్నీ 20 కి.మీ. పరిధిలోనే. ఈ ఆరోపణలతోనే తాము బంద్‌కు పిలుపునిచ్చామని ఆమనగల్లు వ్యాపారుల సంఘం తెలిపింది. కానీ అనూహ్యంగా రాష్ట్రవ్యాప్త మద్దతు రావడంతో వారు వెనక్కు తగ్గారు."మాకు ఎక్కడెక్కడి నుంచో అన్ని రంగాల వారూ ఫోన్లు చేసి మద్దతిచ్చారు. మీరు తగ్గొద్దు, మేం వచ్చి మద్దతిస్తాం అన్నారు. దీంతో ఇది రాజకీయ రంగు పులుముకుంది. నిజంగా అంతమంది ఆమనగల్లు వచ్చిన తరువాత ఏదైనా జరగకూడని ఘటన జరిగితే మా వ్యాపారులే నష్టపోతారు. అందుకే ప్రస్తుతానికి బంద్ వాయిదా వేశాం. కానీ మార్వాడీ వ్యాపారులపై మా పోరాటం కొనసాగుతుంది. ఇది హిందువులకు వ్యతిరేకం కాదు" అన్నారు తిరుపతయ్య. మార్వాడీ వ్యతిరేక ఆందోళనకారులు వెలిబుచ్చిన అభిప్రాయాల్లో ఒక విషయం ఉమ్మడిగా కనిపించింది. అది మార్వాడీలు పెద్ద నగరాలు, హోల్ సేల్ వ్యాపారాలు చేయడం కన్నా, చిన్న చిన్న పల్లెల్లో, రీటెయిల్ దుకాణాలు నడపడంపై చాలా మందికి అసంతృప్తి ఉందని తెలుస్తోంది.'హోల్‌సేల్ వ్యాపారాలు చేయవద్దనడం లేదు. కానీ రీటెయిల్ వ్యాపారాలు స్థానికులకు వదిలేయాలి. పల్లెటూరొచ్చి అక్కడ కూడా మేమే హిందీ మాట్లాడాలంటే ఎలా?" అంటూ ప్రశ్నించారు పిడమర్తి రవి."వీరి వల్ల తెలంగాణలో ఉత్పత్తి కులాలు దెబ్బతింటున్నాయి. వారు నాసిరకం సరకు అమ్ముతున్నారు. తెలంగాణలో స్వర్ణకారుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి. తెలంగాణ వ్యాపారులు దుకాణాల కోసం లక్ష అడ్వాన్స్ ఇస్తే వీరు అదే చోట 5 లక్షలు ఇచ్చి ఇతరులకు దుకాణం దక్కనివ్వకుండా చేస్తున్నారు. ఈ ఆందోళన తెలంగాణ ప్రజల ఐక్యత కోసం. తెలంగాణవారు ఇతర రాష్ట్రాలకు ఉపాధికి వెళ్లినా, వ్యాపారాలకు వెళ్లినా అక్కడ సాంస్కృతిక పెత్తనం చేయడం లేదు. అక్కడి స్థానికులను కొట్టడం లేదు. ఆధిపత్యం చెలాయించడం లేదు. మాది ఒకటే డిమాండ్ ఇక్కడ వ్యాపారాలు చేసేవారు 80 శాతం స్థానికులకు ఉపాధి కల్పించాలి" అని చెప్పారు పగిడిపల్లి శాంసన్."మార్వాడీలు ఇక్కడ 250 ఏళ్లకు పైబడి ఉంటున్నారు. వారు ఇక్కడి రాజుల ఆహ్వానం మేరకు వచ్చారు. ఈ మధ్య గ్రామీణ ప్రాంతంలో మార్కెట్ కాస్త నెమ్మదించడం వల్ల, రియల్ రంగం దెబ్బతిని డబ్బు సర్క్యులేషన్ తగ్గింది. దానికి కారణం కొత్తగా వచ్చిన వ్యాపారులే అని, వీరి వల్ల తమ వ్యాపారం తగ్గిపోతోందని మార్వాడీలపై వ్యతిరేకత పెంచుకోవడం కనిపిస్తోంది. కానీ ఇలాంటి దారుణమైన భాషతో పాట రాయడం సరికాదు. వారితో ఏదైనా సమస్య ఉంటే కూర్చుని మాట్లాడవచ్చు. కానీ గోబ్యాక్ నినాదం సరికాదు" అని హైదరాబాద్‌కు చెందిన న్యాయవాది జయ్ సోలంకి అన్నారు. ఆయన ఓ మార్వాడీ."ఇక్కడి నుంచి ఎవర్నీ వెళ్లిపొమ్మనడం లేదు. కానీ స్థానికులకూ ఉపాధి ఇవ్వమంటున్నాం" అన్నారు శాంసన్. తామిక్కడ తెలంగాణను సొంతం చేసుకుని, ఈ నేలతో మమేకం అయ్యామంటున్నారు మార్వాడీలు."మా కుటుంబం ఇక్కడకు వచ్చి 90 ఏళ్లైంది. మా నానమ్మ, నాన్న ఇక్కడే పుట్టారు. నేను, నా కొడుకు ఇక్కడే పుట్టాం. మేం ఈ సమాజానికి ఎంతో కంట్రిబ్యూట్ చేశాం. కానీ ఇప్పుడు మమ్మల్ని భయపెడుతున్నారు. ఇది ప్రమాదకరంగా మారుతుంది. గోబ్యాక్ అని మొదటిసారి వింటున్నాను. మేం దీన్ని మా సొంత ప్రాంతంగా భావించాం. మేం ఎప్పుడైనా రాజస్థాన్ వెళ్తే అక్కడ మమ్మల్ని హైదరాబాదీలనే అంటారు. కానీ ఇక్కడి తెలంగాణవారు మమ్మల్ని కాదు అంటున్నారు. మరి మేం ఎవరం?" అన్నారు జయ్. వ్యాపార పరంగా కూడా మార్వాడీలపై చేసిన ఆరోపణలను మార్వాడీ వ్యాపారులు ఖండిస్తున్నారు.'ఎక్కడైనా వ్యాపారం చేయడం రాజ్యాంగం ఇచ్చిన హక్కు. రాజస్థాన్‌లో నిర్మాణ రంగం నుంచి గుజరాత్‌లో వస్త్ర వ్యాపారం వరకూ తెలుగువారు, తెలంగాణవారు ఉన్నారు. ఇక్కడ మార్వాడీలు ఏళ్ల నుంచి ఉన్నారు. ఇక్కడి రెవెన్యూకి, జీడీపీకి మేం కంట్రిబ్యూట్ చేశాం. విదేశీ పెట్టుబడులను ఆహ్వానిస్తున్నప్పుడు, మార్వాడీ పెట్టుబడులు ఎందుకు వద్దు? ఇక్కడి భాష, సంస్కృతి మాకు తెలుసు. కానీ కొందరు నాయకులు తమ స్వార్థ రాజకీయాల కోసం సికింద్రాబాద్‌లో జరిగిన వ్యక్తిగత గొడవను మొత్తం వర్గానికి ఆపాదిస్తున్నారు" అని హైదరాబాద్ కిరాణ మర్చంట్స్ అసోసియేషన్ ఆనరరీ కార్యదర్శి, ఆల్ ట్రేడర్స్ అసోసియేషన్ కన్వీనర్ అవినాశ్ దేవ్డా అన్నారు."మేం ఈ రాష్ట్రవాసులుగా గర్విస్తాం. గుజరాత్, రాజస్థాన్‌లలో భూములు అమ్ముకుని ఇక్కడకు వచ్చి వ్యాపారం చేస్తున్నవారు ఉన్నారు. చాలా కష్టపడుతున్నారు. మేం కస్టమర్లతో బాగా మాట్లాడతామని నా తెలంగాణ స్నేహితులే నాకు చెప్పారు" అని చెప్పారు అవినాశ్"మార్వాడీలకు చెందిన అనేక కంపెనీలలో తెలంగాణ వారు పెద్ద సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. ఇక్కడకు మా కుటుంబం వచ్చి 108 ఏళ్లవుతోంది. మూడో తరం మాది. రాజకీయాల్లో ఎదగడం కోసం కొందరు ఇలా చేస్తున్నారు" అన్నారు అవినాశ్తెలుగునాట మార్వాడీలు అనగానే ఒకే కులం వారు అనే అభిప్రాయం ఎక్కువ మందిలో కనిపిస్తుంది. ప్రస్తుత రాజస్థాన్‌లోని మార్వార్ ప్రాంతానికి చెందిన వారినే మార్వారీ లేదా మార్వాడీ అంటారు. జోధ్‌పుర్, జైసల్మేర్, బికనేర్, అజ్మీర్ వంటి నగరాలలో విస్తరించిన ప్రదేశం ఇది. వీరు మాట్లాడే భాషను మార్వాడీ అంటారు. అది స్థూలంగా రాజస్థానీ భాషల సముదాయంలోకి వస్తుంది. ఈ ప్రాంతంలో అనేక కులాల వారు ఉంటారు. ప్రధానంగా హిందు, జైన మతాల వారు ఉంటారు. థార్ ఎడారి ఉండే ప్రాంతం ఇదే. మార్వాడీ అనే పదం కూడా ఎడారి ప్రాంతంలో ఉండేవారు అనే అర్థం నుంచి వచ్చింది. హిందూ రాజుల కాలంతో పాటు, మొఘలులు, బ్రిటిష్ వారి హయాంలో కూడా వారు అప్పటి రాజులతో మంచి సంబంధాలు నెరపుతూ భారత్ వ్యాప్తంగా వ్యాపార రంగంలో బాగా విస్తరించినట్టు కొందరు చరిత్రకారులు రాశారు. ఆ నగరాలతో పాటు హైదరాబాద్‌లో కుతుబ్ షాహీల కాలంలోనే మార్వాడీ-గుజరాతీ వ్యాపారులు ఉన్నట్టు అనేకమంది చరిత్రకారులు చెబుతున్నారు. హైదరాబాద్‌లోని బేగం బజార్, సుల్తాన్ బజార్, మోండా మార్కెట్, గోషా మహల్ వంటి చోట్ల వీరు కనిపిస్తారు. బంగారం, బట్టల వ్యాపారాల్లో వారు ఎక్కువగా కనిపించినా, తినుబండారాలు, రెస్టారెంట్లు, ఎలక్ట్రికల్, పెయింట్, సిమెంట్, శానిటరీ వంటి షాపుల్లోనూ వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. వలస వచ్చిన మార్వాడీలలో ఎక్కువ మంది వ్యాపారులే కనిపించినా, ఇతర వృత్తుల వారు కూడా ఉంటారు. సంప్రదాయ వ్యాపార కులాలైన బనియా వంటి వారే కాక ఇతర కులాలకు చెందిన మార్వాడీలు కూడా వ్యాపారాల్లో కనిపిస్తారు. 2011 జనాభా లెక్కల ప్రకారం, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 76,480 మంది మార్వారీ భాష మాట్లాడేవారు ఉన్నట్టు తెలుస్తోంది. దేశంలో మార్వారీలు దాదాపు 78 లక్షల మంది ఉండగా, వారిలో ఎక్కువ మంది రాజస్థాన్‌లోనే ఉంటారు. ఆ తరువాత అత్యధికంగా మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆ తరువాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వారు ఉన్నారు. దేశవ్యాప్తంగా మాట్లాడేవారి సంఖ్య ప్రకారం, మార్వారీ భాష 20వ స్థానంలో ఉంటుంది. జాతీయ రాజకీయ పార్టీలు కాంగ్రెస్, బీజేపీ రెండూ కూడా మార్వాడీలకు మద్దతుగా నిలిచాయి."మార్వాడీలు ఈ రాష్ట్రంలో భాగం. ఏళ్ల నుంచి ఉన్నారు. ఎవరూ వారిని ఇక్కడ నుంచి వెళ్లగొట్టే పరిస్థితి ఉండదు. దాన్ని కాంగ్రెస్ పార్టీ సమర్థించదు" అని పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. మార్వాడీలు సంపద సృష్టిస్తారు తప్ప ఎప్పుడూ దోచుకోలేదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. మార్వాడీ గో బ్యాక్ నినాదం హిందూ సమాజాన్ని చీల్చే కుట్ర అని ఆరోపించారాయన. వారు వ్యాపారం చేసుకుంటే తప్పులేదని, వారు తెలంగాణ నుంచి ఎందుకు వెళ్లాలని ప్రశ్నించారు. రోహింజ్యాల గురించి, ముస్లిం వ్యాపారుల గురించి ఎవరూ ఎందుకు మాట్లాడరని ఆయన ప్రశ్నించారు"రోహింగ్యాల బాధ్యత ప్రభుత్వం, పోలీసులది. బంగ్లాదేశ్, బెంగాల్ దాటి వారు ఇక్కడ వరకూ వచ్చేదాకా ఎవరు చూశారు? ఎవరూ పాకిస్తాన్ వారిని, రోహింజ్యాలను స్వాగతించరు. మీ ప్రభుత్వమే ఉంది. వారిని పంపించేయండి" అన్నారు రవి.

# ఆందోళనకు సిద్ధమవుతున్న ఉద్యోగ సంఘాలు

**హైదరాబాద్ :** పదవీ విరమణ జరిగి రెండేళ్లయినా రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ కూడా రావడం లేదు. పెండింగ్ బిల్లులు చెల్లించడం లేదు.. చివరికి హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు చేయడం లేదంటున్నారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగులు. తమవి గొంతెమ్మ కోరికలేం కాదంటున్నారు. హామీల అమలుపై ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే జంగ్ సైరన్ మోగించారు ప్రభుత్వ ఉద్యోగులు. తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పట్టాయి. హామీల అమలు కోసం కార్యాచరణ ప్రకటించాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించలేదని సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చామని.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కూడా తమ సమస్యలకు పరిష్కారం లభించడం లేదని ఉద్యోగులు వాపోయారు. పదవీ విరమణ చేసిన వారికి సర్దుబాటు బిల్లులు ఇవ్వకపోవడంపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు పెన్షనర్లు . హెల్త్ స్కీమ్ కూడా సక్రమంగా అమలు కావడం లేదంటూ ఉద్యోగులు ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీలు వేస్తామని చెప్పి టైమ్ పాస్ చేస్తోందని మండిపడ్డారు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ నేతలు. సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం చేయక తప్పని పరిస్థితి ఏర్పడిందంటున్నారు. సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో పాత పెన్షన్ సాధన సదస్సు నిర్వహిస్తామన్నారు. సెప్టెంబర్ 8 నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రలు చేపడతామని



తెలిపారు. అక్టోబర్ 12న చలో హైదరాబాద్ నిర్వహిస్తామని ఉద్యోగుల జేఏసీ ప్రకటించింది. పెండింగ్‌లో ఉన్న 5 డీఏలు చెల్లించాలని, నెలకు 700 కోట్ల పెండింగ్ బిల్లులు చెల్లించాలని ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. సీపీఎస్ రద్దు, పాత పెన్షన్ అమలు, పీఆర్సీ అమలు, జీఓ 317 బాధితులకు న్యాయం చేయడంతో పాటు ూాం ఉద్యోగుల వేతన సమస్య పరిష్కారించాలంటూ తెలంగాణ ఉద్యోగ సంఘాల జేఏసీ జంగ్ సైరన్ మోగించింది. ఇటు ఏపీ ప్రభుత్వం ఉద్యోగుల సమస్యలపై చర్చించేందుకు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించింది. 12వ వేతన సంఘం (పీఆర్సీ) కమిషన్ చైర్మన్‌ను వెంటనే నియమించాలని, మధ్యంతర భృతి (ఐఆర్) తక్షణమే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న 3 డీఏల్లో 2 వెంటనే ఇవ్వాలని పలు ఉద్యోగ సంఘాల నేతలు ప్రభుత్వానికి విన్నవించారు. అదేవిధంగా 11వ పీఆర్సీ, డీఏ బకాయిలను కూడా చెల్లించాలని కోరారు. ఏ ఉద్యోగికి ఎంత బకాయి ఉందో పే-స్లిప్పుల్లో పేర్కొనాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఆర్థికేతర, ఆర్థిక సమస్యలన్నీ పరిష్కరించాలని కోరారు. ఉద్యోగుల ఆర్థికపరమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తానని, ఆర్థికేతర సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని సీఎస్ ఉద్యోగ సంఘాలకు హామీ ఇచ్చారు. హామీల అమలు కోసం తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఉద్యమ బాట పడితే.. ఏపీ ఉద్యోగ సంఘాలు ప్రభుత్వానికి వినతులతో సరిపెట్టారు.

## 1000 కోట్లకు పైగా బిల్లులు పెండింగ్..

-మొదటిపేజీ తరువాయి

ఆరోగ్యశ్రీ సీఈవో ఉదయ్‌కుమార్‌కు నోటీసు పంపించినట్లు తన్హా అధ్యక్షుడు డాక్టర్ వద్దిరాజు రాకేశ్ చెప్పారు. ఆరోగ్యశ్రీతో పాటు ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్), జర్నలిస్టుల ఆరోగ్య పథకం (జేహెచ్ఎస్) కింద అందిస్తున్న సేవలకుగాను ప్రభుత్వం నుంచి చెల్లింపులు జరగడం లేదని, దీంతో దవాఖానల నిర్వహణ కష్టంగా మారిందన్నారు. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకం కింద 471 ప్రైవేటు హాస్పిటళ్లు ఉన్నాయి. వీటన్నిటికీ కలిపి ప్రభుత్వం సుమారు రూ.1000 కోట్లకు పైగా బకాయిలు చెల్లించాల్సి ఉన్నది. అయినప్పటికీ ప్రభుత్వం నుంచి తగిన స్పందన లేకపోవడంతో ఈ నెల 31వ తేదీ అర్ధరాత్రి నుంచి ఆరోగ్యశ్రీ సేవలను నిరవధికంగా నిలిపివేయాలని నిర్ణయించినట్లు రాకేశ్ తెలిపారు. కాగా, ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించాలనే డిమాండ్‌తో వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు తన్హా గత జనవరిలో ప్రకటించింది. దీంతో స్పందించిన ప్రభుత్వం రూ.117 కోట్లు విడుదల చేసింది. ఈ సందర్భంగా ప్యాకేజీల సవరణ, క్రమం తప్పకుండా బకాయిల చెల్లింపు, ఒప్పందాల పునరుద్ధరణ వంటి హామీలను ప్రభుత్వం ఇచ్చింది. అనంతరం వాటిని ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో బకాయిలు పెద్ద మొత్తంలో పేరుకుపోయాయి.

## క్రీడా కార్యక్రమాల్లో అన్ని వర్గాలను భాగస్వామ్యం చేయాలి

-మొదటిపేజీ తరువాయి

ఆదేశించారు . ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం రూపొందించిన క్రీడా విధానము అంశాలను క్రీడా. సమాజానికి చేరువయ్యే విధంగా వివిధ కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం చేయాలని ఆయన సూచించారు. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమంలో వివిధ స్వచ్ఛంద సంస్థలు విద్యాసంస్థలు క్రీడాకారులు క్రీడాభిమానులు యువకులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జిల్లాల లో కూడా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించాలని ఆయన సూచించారు. గ్రామీణ క్రీడా మౌలిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్న రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా అధికారులు పనిచేయాలని ఆయన కోరారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఉన్న అకాడమీలు స్పోర్ట్స్ స్కూల్ లను బలోపేతం చేయాలని, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ క్రీడా మైదానాలలో శిక్షణ పొందుతున్న రెగ్యులర్ ట్రైని లలో ప్రతిభ కలిగిన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించాలని ఆయన సూచించారు. క్రీడారంగం బలోపేతం కావాలి అంటే పీఈటీలు ఫిజికల్ డైరెక్టర్లు మరియు కోచుల సంఖ్య పెరగాల్సిన అవసరం ఉందని, క్రీడా శాఖ విద్యాశాఖ మధ్య సమన్వయం తో గ్రామీణ స్థాయి నుండి అంచలంచలుగా క్రీడాభివృద్ధికి కృషి జరగాలని ఇందుకోసం అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

## ఇది కదా నాయకత్వం అంటే.. ఇది కదా ముందు చూపు అంటే..!!

**హైదరాబాద్ :** కేసీఆర్ హయాంలో ఏనాడూ కూడా రైతులు ఎరువుల కోసం రోడ్డెక్కలేదు. ధర్నా చేయలేదు. కానీ కాంగ్రెస్ పాలనలో మాత్రం అన్నదాతలు అరిగోస పడుతున్నారు. ఎరువుల కోసం రైతులు రోడ్డెక్కి ధర్నాలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఒక్క యూరియా బస్తా కోసం వ్యవసాయ సహకార సంఘాల కార్యాలయాల వద్ద బారులు తీరుతున్నారు అన్నదాతలు. ఈ పరిస్థితులపై బీఆర్ఎస్ వర్కింగ్



ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందిస్తూ.. కేసీఆర్ పాలనను గుర్తు చేశారు. ఇది కదా నాయకత్వం అంటే.. ఇది కదా ముందు చూపు అంటే అని కేటీఆర్ పేర్కొంటూ.. కేసీఆర్ హయాంలో రైతులకు జరిగిన మేలును వివరించారు. నాడు సీఎం కేసీఆర్ సారథ్యంలో.. యూరియాను టైంకు తెప్పించడానికి ముందస్తుగా ఎన్నో ప్రణాళికలు చేసేవారు. అడుగడుగునా కసరత్తులు నిర్వహించి తెప్పించారు. వ్యవసాయ అధికారులతో కేసీఆర్ వరుస సమీక్షలు నిర్వహించేవారు. కేంద్రానికి సీజన్‌కు ముందే లెక్కలతో సహా వినతులు ఇచ్చేవారు. ఏపీలోని నౌకాశ్రయాలకు మన ఆఫీసర్లను పంపి ఆదేశాలు ఇప్పించేవారు. దక్షిణమధ్య రైల్వే అధికారులకు స్వయంగా కేసీఆర్ ఫోన్లు చేసేవారు. 25 స్పెషల్ గూడ్స్ రైళ్ల ఏర్పాటుకు ప్రత్యేకంగా విజ్ఞప్తులు చేసేవారు. పక్కరాష్ట్రం రవాణా శాఖ మంత్రితో నేరుగా సంప్రదింపులు, ఏకంగా 4 వేల లారీలను రంగంలోకి దించేలా సన్నాహాలు చేసేవారు. పోర్టుల నుంచి నేరుగా మండలాలకు తరలించే వ్యూహాలు, ప్రతి రైతుకు సమయానికి యూరియా అందేలా చర్యలు తీసుకున్నారు. నేరుగా గ్రామాల్లోనే సరఫరా చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు, తెలంగాణలో ఏ ప్రాంతంలోనూ కొరత రాకుండా జాగ్రత్తలు తీసుకునేవారు అని కేటీఆర్ పేర్కొన్నారు. ఇది కదా వ్యవస్థను నడిపించే విధానం.. ఇది కదా రైతును రాజును చేసే సంకల్పం అని కేటీఆర్ స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు తప్ప.. పరిపాలన తెలియని అసమర్థులు.. రాజ్యమేలడం వల్లే రైతులకు ఈ కష్టాలు.. కన్నీళ్లు మిగిలాయన్నారు. ఓవైపు బూతులు తప్ప చేతలు రాని ఢిల్లీ పార్టీల నాయకులకు.. మరోవైపు “వందేళ్ల విజన్‌కు నిలువెత్తు రూపమైన కేసీఆర్‌కు..” ఉన్న స్పష్టమైన తేడా ఇది అని నాలుగుకోట్ల తెలంగాణ సమాజానికి అర్థమైపోయింది..!! రైతును అరిగోస పెడుతున్న వాళ్ల పతనం ప్రారంభమైంది..!! అని కేటీఆర్ పేర్కొన్నారు. జై కిసాన్.. జై కేసీఆర్ అని కేటీఆర్ నినదించారు.

## ఆర్థిక ప్రణాళికల్లో తెలంగాణ టాప్

-మొదటిపేజీ తరువాయి

సంబంధించిన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఐపీసీ-లైఫ్ కో-చెయిర్‌పర్సన్ వెంకటాచలం ఈ విషయాలు తెలిపారు. రాష్ట్రంలో టర్మ్, చైల్డ్, పొదుపు ప్లాన్లతో పాటు ఇతర బీమా పథకాల గురించి ప్రాంతీయంగా టీవీ, డిజిటల్ తదితర మాధ్యమాల ద్వారా




ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రచార కార్యక్రమాలను మరింతగా నిర్వహించనున్నట్లు వివరించారు.

అధ్యయనం ముఖ్యాంశాలు

94% మంది తెలంగాణ ప్రజలు అనూహ్య పరిస్థితులకు ముందుగానే ప్రణాళికలు వేసుకోవడం అలవాటు చేసుకున్నారు.

100% అవగాహన జీవిత బీమా గురించి ఉంది ు ఇది పొదుపు మరియు రక్షణ సాధనంగా ఉపయోగపడుతుందని ప్రజలు అర్థం చేసుకున్నారు.

38% మంది వచ్చే 3 నెలల్లో జీవిత బీమా కొనాలని భావిస్తున్నారు.

87% మంది పొదుపు ప్లాన్లను పరిగణనలోకి తీసుకుంటున్నారు. ఇవి గ్యారంటీడ్ లంప్‌సమ్ లేదా నెలవారీ ఆదాయాన్ని అందించే ప్లాన్లు.

90% మంది టీవీ ద్వారా జీవిత బీమా గురించి తెలుసుకుంటే 56% మంది ఇన్సూరెన్స్ ఏజెంట్ల ద్వారా సమాచారం పొందారు.

84% మంది దీర్ఘకాలిక పెట్టుబడులకు సిద్ధంగా ఉన్నారు.

87% మంది త్వరగా రిటైర్ కావాలనే లక్ష్యంతో పొదుపు అలవాటు చేసుకుంటున్నారు. ఇది సర్వే చేసిన మెట్రో మార్కెట్లలో అత్యధిక శాతం.

# పనుల జాతర కార్యక్రమం గ్రామాల అభివృద్దే ప్రధాన లక్ష్యం

**సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి**

**మాజీ జెడ్పిటి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్**



**అగ్నిధారన్యూస్ :శంకరపట్నం ఆగష్టు/22** శంకరపట్నం మండలంలోని పలు గ్రామాలలో నిర్వహించిన పనుల జాతుల కార్యక్రమంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని శంకరపట్నం మాజీ జెడ్పిటిసి టిపిసి సభ్యులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా మానకొండూర్ నియోజకవర్గం శంకరపట్నం మండలంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పనుల జాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల స్థాయి అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై మాట్లాడారు. తెలంగాణలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వము గత సంవత్సరములు గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు విడుదల చేసి అభివృద్ధి పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. ఈ సంవత్సరము గ్రామాల్లో చేపట్టబోయే పలు అభివృద్ధి పనుల కార్యక్రమాలకు, పనుల జాతరలో భాగంగా రాజాపూర్, గుడాటి పల్లె, మెట్ పల్లి లింగాపూర్, తాడికల్, మొలంగూర్, గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజల అభివృద్ధి లక్ష్యంగా తెలంగాణలోని కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వము ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి నిధులు విడుదలచేయడం జరుగుతుందని ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని గ్రామాలతో పాటు కుటుంబార్ధిక ఎదుగుదలకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి భూక్య హుక్య నాయక్, ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్, ఎంపీఓ కాసగోని ప్రభాకర్, స్వచ్ఛభారత్ జిల్లా ప్రతినిధులు రమేష్, వేణు, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గోపగోని బసవయ్య, గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, గౌడ్, మెట్ పల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు గొట్టే మధు, తడిసిన నారాయణరెడ్డి, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం




**ఫోటోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలి**

**– తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియోగ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్**

ఫోటోగ్రాఫర్లు మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా తమ నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని తెలంగాణ ఫోటో వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ అన్నారు. గురువారం స్థానిక నందన గార్డెన్‌లో పెద్దపల్లి జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె హుస్సేన్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీ కి అనుగుణంగా ఫోటోగ్రాఫర్ లు ముందుకు సాగాలన్నారు. ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి కుటుంబ భరోసా పథకాన్ని ప్రవేశపెట్టామని, ఈ పథకం ద్వారా ఇప్పటి వరకు చనిపోయిన 140 మంది ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు 2 కోట్లపైగా ఆర్థిక సహాయం అందించామన్నారు. ఫోటోగ్రాఫర్ల పిల్లల ఉన్నత చదువులకు ఆర్థిక చేయూత,రెండు నెలల పాటు పనిచేసుకోలేని స్థితిలో ఉన్న ఫోటోగ్రాఫర్లకు ఆర్థిక సహాయం అందించటం జరుగుతుందని అన్నారు.అనంతరం జిల్లాలోని 100 మంది సీనియర్ ఫోటోగ్రాఫర్లను ఘనంగా సన్మానించారు.జిల్లా వ్యాప్తంగా ఒకే రేట్ల పట్టికను ఆవిష్కరించారు. కుటుంబ భరోసాలో ఉండి మరణించిన రామగుండం అసోసియేషన్ సభ్యులు కడమంచి దినేష్ కు చెందిన 4,20,000/- రూ.ల చెక్కును అసోసియేషన్ బాధ్యులకు అందించారు. ఉన్నత చదువుల కొరకు పది మంది విద్యార్థులకు ఐదు వేల రూపాయల చొప్పున చెక్కులను అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిరి రవి,సౌత్ ఇండియా ప్రతినిధి,పూజా ల్యాబ్ అధినేత రాజేష్ రెడ్డి,రాష్ట్ర ముఖ్య సలహాదారులు మహిమాల కేదార్ రెడ్డి,కరీంనగర్ జిల్లా అధ్యక్ష,కోశాధికారులు తుమ్మ చందు మధు,మంచిర్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారులు అప్పాసు రామన్న శ్వాస తిరుపతి, ముక్కెర శ్రీనివాస్, పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి,కోశాధికారి యం.డి ఇర్ఫాన్,అల్లం సతీష్,పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్, జిల్లాలోని పట్టణ, మండల అసోసియేషన్ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు కోశాధికారులు,జిల్లా సలహాదారులు,జిల్లా కమిటీ సభ్యులు, సన్మాన గ్రహీతలతో పాటు అధిక సంఖ్యలో ఫోటో వీడియోగ్రాఫర్లు పాల్గొన్నారు.

# పాల బిల్లులు చెల్లించకుంటే మదర్ డైరీ ముట్టడి

**రాజాపేట పాల సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ హెచ్చరిక**



**యాదగిరిగుట్ట :** రైతులకు మదర్ డైరీ బాకీ పడిన పాల బిల్లులను తక్షణమే చెల్లించాలని... లేని పక్షంలో మూడు రోజుల్లో మదర్ డైరీ కార్యాలయాన్ని ముట్టడిస్తామని రాజాపేట పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం చైర్మన్ సందిల భాస్కర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన రాజాపేటలో మాట్లాడుతూ పెండింగ్ బిల్లుల చెల్లింపు తర్వాతనే ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో గతంలో గెలిచిన ఆరుగురు డైరెక్టర్ల కృషి శూన్యమన్నారు. సకాలంలో పాల బిల్లులు ఇప్పిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చి ,ఆ తర్వాత నిస్సహాయులుగా మారిన డైరెక్టర్లు తమ తమ పదవులకు రాజీనామా చేయడం మంచిదన్నారు. ముఖ్యమంత్రి వద్దకు వెళ్లి పెండింగ్ పాల బిల్లులు వచ్చేలా కృషి చేయాలని డైరెక్టర్లకు సూచించారు. ప్రభుత్వం విజయ డైరీ కి ఇస్తున్న మాదిరిగా మదర్ డైరీ కి కూడా డబ్బులు సకాలంలో ఇస్తే ఈ దుస్థితి రైతులకు పట్టేది కాదన్నారు. రెండు జిల్లాలలోని ప్రభుత్వ హాస్టల్లలో మదర్ డైరీ పాలకు బదులు విజయ డైరీ పాలు వచ్చేలా ఎందుకు చేశారని ఆయన ప్రశ్నించారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి ప్రతినిత్యం భారీ పరిమాణంలో నెయ్యి అవసరం పడుతుందని.. సరఫరా ఆర్డర్ కాపీ మాత్రం సాధించ లేకపోయారని సందిల భాస్కర్ గౌడ్ విమర్శించారు. ఈ మీడియా సమావేశంలో చైర్మన్ లు పోసుకొండ దశరథ, నీల బిక్షపతి, నీల రాజు, పోసు గొండ మధు, రైతు సంఘం నాయకులు పులి చంద్రమౌళి, యామ జగదీష్, బాబు, కాకల ఐలయ్య పాల్గొన్నారు

# మంచిర్యాలలో సాయి శరణ్య రిక్రూట్మెంట్ ఏజెన్సీ బ్రాంచ్ ప్రారంభం

**ప్రారంభానికి హాజరై ఏజెన్సీ అధినేత చిరంజీవికి శుభాకాంక్షలు**

**తెలిపిన దుర్గం రాజేష్, దుర్గం నగేష్,**

**అగ్నిధార న్యూస్ ,(మంచిర్యాల):** నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో సాయి శరణ్య రిక్రూట్మెంట్ ఏజెన్సీని రామటెంకి చిరంజీవి స్థాపించారు. అందులో భాగంగా గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో నూతన బ్రాంచ్ ఆలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు దుర్గం రాజేష్, సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు హాజరై ఏజెన్సీ అధినేత చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపారు. ఇలాగే మరెన్నో బ్రాంచీలు ప్రారంభించి మరెందరికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పెద్దపల్లి కంటెస్టెడ్ ఎంపీ దాగం సుధారాణి, నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు జాడి రాజేశం, దూట మల్లేష్ ,నేతకాని స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జిమ్మిడి గోపాల్, సమతా సైనిక దళ్ పెద్దపల్లి జిల్లా నాయకులు కుమ్మరి యువరాజ్, కుల వ్యతిరేక పోరాట సమితి మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దుర్గం మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## పి.ఆర్.టి.యు మహా ధర్నా పోస్టర్ ఆవిష్కరణ




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రైకోడ్ పి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ "సిపిఎస్ విద్రోహ దినం" సందర్భంగా సిపిఎస్ రద్దు కోరుతూ హైదరాబాద్ ఇందిరాపార్క్‌లో ఉదయం 10 గంటల నుండి చేపట్టనున్న మహా ధర్నాకు సంబంధించిన గోడపత్రికను ఉపాధ్యాయులు యాదవులు, బి. శ్రీనివాస్, కరెతల్లి తదితరులు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ ఉపాధ్యక్షులు బి. శ్రీనివాస్, మండల అధ్యక్షులు యాదవులు, జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బందితో పాటు వినోద, సంగీత, శోభ, రజిని, నాగరాణి, సునీత దేవి, అపర్ణ, సుకన్య, కోటేశ్వర్, అనంతరావు, నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష బిల్వార్చన మహోత్సవం



**అగ్నిధారా న్యూస్:శంకరపట్నం ఆగష్టు/22** శంకరపట్నం మండలం కేశవపట్నం గ్రామం లోని అతి పురాతనమైన శివాలయంలో శ్రావణమాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని, స్వామివారికి విశేష అభిషేకములు,మరియు లక్షబిల్వర్చన కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీశ్రీశ్రీ సద్గురు ధర్మభూషణ మహదేవ్ స్వామీజీ, మహదేవ మఠం గుడిమెట్,విచ్చేసి అద్భుతమైన ప్రవచనం అందజేశారు, గ్రామ పురోహితులు చక్రపాణి వెంకటాచార్యులు భంగిమటం నాగరాజు, ఆలయ అర్చకులు భంగిమట్టం అభిషేక్, బంగిమటం ఫనిధర్, చిమిరాల రాఘవాచార్యులు,గంజి సాయిరాజా, మరియు ఆలయ కమిటీ సభ్యులు ప్రముఖ వ్యాపారవేత్త తనకు ప్రభాకర్, తనకు ఓంకారం, తనకు సత్యనారాయణ, పాలడుగుల జగదీశ్వరయ్య పాలడుగుల బాబన్న, శివకేశవ భజన మండలి అధ్యక్షుడు భూపతి నాగభూషణం, గుర్రంవాణి, వెంకటేశంగౌడ్, ప్రసాద వితరణ చేశారు,గ్రామ ప్రజలు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బంగారు వెండి పథకాలు సాధించిన విద్యార్థులు



**అగ్నిధారన్యూస్ పాలకుర్తి**శుక్రవారం ఇండియా మిషన్ సెకండరీ స్కూల్ బసంత్ నగర్ లో గ్రౌండ్ లో జరిగిన ఎస్ జి ఎఫ్ పాలకుర్తి మండల స్థాయి బాలికల ఆటల పోటీలలో అత్యంత ప్రతిభ కనపరిచి బంగారు వెండి రజిత పథకాలు సాధించినట్లు ఇండియా మిషన్ పాఠశాల విద్యార్థులను.. కోచ్ కృష్ణమూర్తి....ప్రిన్సిపల్ మహేందరన్.. అల్ట్రాటెక్ సిమెంట్ యజమాన్యం తల్లిదండ్రులు ఉపాధ్యాయులు అభినందించారు..

## పిజిహెచ్ఎంకు సన్మానం

**పాల్గొన్న యుటిఎఫ్ నాయకులు.**



**అగ్నిధార న్యూస్ మహమ్మదాబాద్ /గండీడ్:**మహబూబ్ నగర్ జిల్లా గండీడ్ మండలం వెన్నచేడ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు పదోన్నతి ద్వారా జిహెచ్ఎం గా బాధ్యతలు తీసుకున్నటువంటి రవి బాబు ని సన్మానం చేసిన గండీడ్ మండల టీఎస్ యుటిఎఫ్ నాయకులు కార్యక్రమంలో మండల అధ్యక్షులు గంట శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, ఉపాధ్యక్షులు గోవిందు, కోశాధికారి కె.వెంకటయ్య, ఇంచార్జి హెడ్ మాస్టర్ మల్లిఖార్జున్,సీనియర్ నాయకులు హనుమంతు, శ్రీనివాస్, ఎం.రమేష్ ,మాలెకాడి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# చెరువుల నుండి అక్రమ ఇసుక రవాణా అరికట్టాలి

**గ్రామాల రైతులతో కలిసి ఆందోళన చేపడతాం**

**మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలో మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ బైరాపూర్ చెరువును పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం లో బ్రిడ్జి మంజూరైనప్పుడు శంకుస్థాపన చేసిన దిమ్మెను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ధ్వంసం చేసిన దిమ్మెను పరిశీలించారు అనంతరం బైరాపురం గోకారం చంద్రాయన్ పల్లి గ్రామ పరిధిలోని చెరువు నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక చెరువును పరిశీలించారు ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ చెరువు నుండి దళాధరులు భూ కబ్జా దారులు ఒకటై రాత్రి పగలు తేడా లేకుండా లారీ టిప్పర్లతో అక్రమ ఇసుకను ఇతర ప్రదేశాలకు తరలిస్తున్నారు అధికారులు పట్టించుకోని వెంటనే చర్యలు తీసుకోవాలి లేని పక్షంలో గ్రామస్తులు రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఈ సందర్భం



గా హెచ్చరించారు ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ పుట్ట రాంరెడ్డి మాజీ వైస్ ఎంపీపీ వెంకటయ్య గౌడ్, మాజీ సర్పంచ్ కుమార్, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, సీనియర్ నాయకులు జోగయ్య, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జంగిలి యాదగిరి, మాజీ సర్పంచ్ ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్లు రమేష్ గౌడ్, నరసింహ, మాజీ ఎంపిటిసి హనుమంతు నాయక్, యువ నాయకులు జంగిలి ఆనంద్, కొండలు యాదవ్, మాజీ వార్డ్ సభ్యులు ప్రసాద్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్, ఈదులపల్లి శ్రీనివాసులు, వెంకటయ్య, రమేష్, శ్రీను, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు రైతులు పాల్గొన్నారు

## చారి ట్రబుల్ ట్రస్టు ద్వారా నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం బల్సుల పల్లి గ్రామంలో కొరికిరాల తండా కి చెందిన కేతావత్ శ్రీను తండ్రి దేవుల నిరుపేద కుటుంబానిక్ చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడంతో స్థానిక బి ఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా ఉప్పల చారిటబుల్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ స్థానిక మాజీ జడ్పిటిసి వెంకటేష్నీ సంప్రదించగా వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ బస్తాలు అంద జేయడం జరిగింది. కుటుంబ సభ్యులు ఉప్పల వెంకటేష్కి ధన్య వాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్లావత్ రవి, ఇస్లావత్ బాలు, ఇస్లావత్ సురేష్ తదితరు పాల్గొన్నారు

## సేవ్ హైదరాబాద్ చలో అసెంబ్లీ ముట్టడి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** బిజెపి ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంలో భాగంగా కల్వకుర్తి బిజెపి నాయకులను ముందస్తుగా పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పట్టణం లోని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. అరెస్ట్ అయిన వారిలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు బోడ నర్సింహ, కి బిజెపి నాయకులు కృష్ణ గౌడ్, నీరుకంటి రాఘవేందర్ గౌడ్, సురేందర్ గౌడ్, నరేష్ గౌడ్, శ్రీధర్, బలరాం తదితరులు ఈ సందర్భంగా మొగిలి దుర్గాప్రసాద్ మాట్లాడుతూ హైదరాబాద్ లో పరిపాలన అస్తవ్యస్తంగా మారిందని, ఈమధ్య కాలంలో జరిగిన హిందూ ఉత్సవాలలో అమాయకులైన యువకులు చనిపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యమే అన్నారు, రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత నిర్లక్ష్య వైఖరికి చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని తల పెట్టామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజకీయాలను పక్కన పెట్టి ప్రభుత్వ పరిపాలన పైన దృష్టి సారించాలని డిమాండ్ చేశారు

## గిరిజన విద్యార్థి చదువులకు అండగా మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** నాగర్ కర్నూల్ జిల్లా తాడూరు మండలంలోని పర్వతాయిపల్లి తండాకు చెందిన ముడావత్ సత్యం కుమార్తె ముడావత్ అనూష అమ్మాయికి హైదరాబాద్ శ్రీ హిందూ ఇంజనీరింగ్ కాలేజీలో ఫ్రీ సీట్ రావడం జరిగింది,ఆర్థిక ఇబ్బందుల వల్ల హాస్టల్ ఫీజు కట్టలేక ఇబ్బందులు పడుతున్న సమయంలో విషయాన్ని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి అమ్మాయి పై చదువులకు అండగా హాస్టల్ ఫీజు కోసం 50,000 రూపాయల చెక్కును అమ్మాయి అనూషకు అందజేశారు,ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోచమ్మ దేవాలయ ఉత్సవ కమిటీకి 51,116/- విరాళం అందజేత

**సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీ నరసింహారెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆధ్యాత్మిక చింతన అలవరుచుకోవడంతో ప్రతి ఒక్కరు మానసిక ప్రశాంతత పొందుతారని సర్పంచ్ ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కడ్తాల్ మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో గ్రామదేవత పోచమ్మ దేవాలయంలో,బోనాల ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయని సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. బోనాల ఉత్సవాలలో భాగంగా పోచమ్మ దేవాలయం ఉత్సవ కమిటీ సభ్యులకు 51,116 రూపాయల విరాళాన్ని అందజేశారు. రాజకీయాల కతీతంగా ప్రతి ఒక్కరు దేవాలయాల అభివృద్ధి మరియు మౌలిక వసతుల ఏర్పాటులో భాగస్వాములు కావాలని కోరారు. గ్రామంలో నాలుగు రోజులపాటు జరిగిన బోనాల ఉత్సవ కార్యక్రమాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన అధికారులకు, అనధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోనాల ఉత్సవ కమిటీ చైర్మన్ సత్యం యాదవ్ కమిటీ సభ్యులు చేగూరి రాములు కందికంటి యాదయ్య గౌడ్ వాంకు డావత్ రాంచందర్ నాయక్,మూడ అశోక్ ,జల్కం నాగార్జున, బోసు రవి భానుకిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**ట్రస్టు చైర్మన్ ఉప్పల వెంకటేష్**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం మాదాయ పల్లి గ్రామానికి చెందిన ఇప్పలపల్లి రాములమ్మ అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది. బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు తుడుం శ్రీశైలం ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 3000 మూడువేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ హైమావతి, రామస్వామి, సాయిలు, రమేష్, పరశురాములు, గోవర్ధన్, రామస్వామి, శ్రీరాములు, రమేష్, శేఖర్, విష్ణు, ఆంజనేయులు, నరేష్, ప్రశాంత్, శ్రీశైలం, గ్రామ పెద్దలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించిన నాయకులు




**సిపిఐ రాష్ట్ర మహాసభల్లో పాల్గొన్న పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు.**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరుగుతున్న సిపిఐ రాష్ట్ర నాలుగవ మహాసభల్లో పెద్దపల్లి జిల్లా ప్రతినిధులు పాల్గొన్నారని సిపిఐ నగర కార్యదర్శి కే.కనకరాజు పేర్కొన్నారు. శుక్రవారం తో సిపిఐ రాష్ట్ర మహాసభలు ముగిసాయని, మహాసభల అనంతరం మహాసభ లో చేసిన తీర్మానాల ప్రకారం ప్రజా పోరాటాలు, ఉద్యమాలు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాల పై ఆందోళన కార్యక్రమాలు చేపడతామని మహాసభ లో పాల్గొన్న ప్రతి నిధులు తీర్మానం చేశారని ఆయన పేర్కొన్నారు. మహాసభ ఆవరణలో ఏర్పాటు చేసిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ప్రతి నిధి వర్గం నివాళులు అర్పించారని ఆయన పేర్కొన్నారు. ఇంకా ఈ మహాసభలో పాల్గొన్న వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్ తో పాటు తదితరులు ఉన్నారు.

## రామాజిపల్లి మైసమ్మ బోనాలలో ఎమ్మెల్యే



**అగ్నిధారన్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో ఆదివారం రోజు జరిగే రామాజి పల్లి మైసమ్మ బోనాలకు రావలసిందిగా కోరుతూ స్థానిక శాసనసభ్యులు కసి రెడ్డి నారాయణ రెడ్డి ని ఆహ్వానించిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాసు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాస్ మూర్తి,వెంకటాపూర్ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్, పెద్దూర్ మాజీ సర్పంచ్ కాడమోనీ శ్రీశైలం, మాజీ ఉపసర్పంచ్ అజీజ్ నాయకులు బి. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ దుర్గామాత ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలి

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం పడకల్ గ్రామంలో కనకదుర్గ మాత బోనాలు వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు హాజరైన ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి పాల్గొని శ్రీ కనకదుర్గ దేవి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు శాలువాతో పూలదండతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కనకదుర్గ మాత అమ్మవారి ఆశీస్సులు గ్రామ ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని పాడి పంటలతో సంతోషంగా ఉండాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాసు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,మాజీ సర్పంచ్ శ్రీశైలం, రమేష్ యాదవ్, శ్రీనివాస్ మూర్తి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ ,సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు గోపాల్ నాయక్, బిక్షపతి ,శ్రీను, రఘు యాదవ్, తిరుపతయ్య, మల్లయ్య, రాజేందర్ నాయక్, భక్తులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆరోగ్యమే ఐక్యత ఫౌండేషన్ లక్ష్యం

**సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఆర్గానిక్ కిట్లు పంపిణీ**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఆమనగల్ మండలం మేడిగడ్డ తండాలో పేద ప్రజల ఆరోగ్యమే లక్యంగా గతవారం రోజుల క్రితం హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజల ఆరోగ్యం మారుతున్న జీవన విధానాలను దృష్టిలో ఉంచుకొని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సమకూర్చిన ఆర్గానిక్ హెల్త్ కిట్లు మేడిగడ్డ గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలో గ్రామస్తులకు పంపిణీ చేసిన ఐక్యత ఫౌండేషన్ సభ్యులు ఈ కార్యక్రమంలోమాజీ ఉప సర్పంచ్ మల్లేష్ నాయక్, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంలో భాగంగా రైతుకు నిర్మించిన ఆవుల షెడ్డు

**మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి పనుల జాతర కార్యక్రమంలో భాగంగా వెల్జాల్ గ్రామ పంచాయతీలో దూల మైసయ్య,82.000 వేల రూపాయలతో నిర్మించిన ఆవుల షెడ్డును అధికారులతో కలిసి ప్రారంభించిన మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి,అదేవిధంగా ఉపాధి హామీ కూలీలను గ్రామ పంచాయతీ కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి మాజీ జెడ్పి కోఆప్షన్ సభ్యుడు ముజీబుర్ రహ్మాన్, మాజీ ఎంపీటీసీ మల్లి కేడి అంబాజీ మాజీ ఉప సర్పంచ్ లు నర్సింలు అజీజ్ ఏపిఓ కృష్ణయ్య, టి ఎ లతా, రాణి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ ఎం శరత్ నాయకులు ఎస్ విజయ్ కుమార్ కృష్ణయ్య గౌడ్ యూసుఫ్,చింతకాయల లక్ష్మణ్ పుల్జాల విష్ణు, కృష్ణయ్య, రాజు ,సుధాకర్, శ్రీశైలం, దూల శ్రీశైలం, ఎం శ్రీనివాసులు, కారోబార్ రవి, చంద్రకళ, ఫీల్డ్ అసిస్టెంట్ బాల్ చెన్నయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్, సైబర్ నేరాలపై అవగాహనా

**అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసువారికి సమాచారం ఇవ్వాలి.**
**ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.**
**మైనర్ డ్రైవింగ్ చట్టరీత్యా నేరం**
**గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమీషనర్ ఆదేశాలతో డీసీపీ, ఏసీపీ గార్ల ఉత్తర్వుల ప్రకారం గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి ఆధ్వర్యంలో తిలక్ నగర్ ప్రధాన చౌరస్తా లో వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు, ముఖ్యంగా హెల్మెట్లు, సీట్ బెల్టులు ధరించాలని ఇతర భద్రతా నిబంధనలు , ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ పై వాహనదారులకు సీఐ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ...ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ రూల్స్, రోడ్ సేఫ్టీ నిబంధనలు పాటించాలి. తమ తమ వాహనాలకు అన్ని ధ్రువీకరణ పత్రాలను ఉంచుకోవాలి. ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్, త్రిబుల్ డ్రైవింగ్ చేయడం, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం, మైనర్ డ్రైవింగ్ చేయడం చేస్తు ప్రమాదాల బారినపడి ప్రాణాలు కోల్పోవడం జరుగుతుంది. కావున తల్లిదండ్రులు తమ పిల్లలకు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వకూడదు. వారి వలన ప్రమాదం జరిగి ఎవరికైనా ఇబ్బంది కలిగితే బైక్ యజమానుల పై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుంది.శబ్ద కాలుష్యాన్ని సృష్టించే, ప్రజలకు ఇబ్బంది కలిగించే ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను కలిగి ఉన్న వాహనాలను వెంటనే గుర్తించి ఆ సైలెన్సర్లను తొలగించడం జరుగుతుంది కేసులు నమోదు చేస్తాం అన్నారు.హెల్మెట్ ఖచ్చితంగా ధరించాలని, సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు, రిజిస్ట్రేషన్ పేపర్స్, ఇన్సూరెన్సు, వాహనాలకు సంబంధించిన పత్రాలు తప్పకుండ ఉండాలి.ఆటో డ్రైవర్స్ తప్పనిసరిగా యూనిఫామ్ ధరించాలి. రాత్రిపూట అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన, ఎవరైనా గంజాయి సేవించిన నిలువచేసిన, రవాణా చేసిన ఏదైనా సమాచారం ఉంటే పోలీసువారికి అందించాలన్నారు. కొంతమంది వారి స్వలాభం కోసం యువతను లక్ష్యంగా చేసుకొని గంజాయి, మత్తు పదార్థాలకు అలవాటు చేసి భవిష్యత్తు నాశనం చేయడం జరుగుతుంది. నేటి యువత చెడు అలవాట్లకు బానిసలై చివరకు నేరాలకు పాల్పడుతున్నారని, మంచి నడవడికపైనే జీవితం ఆధారపడి ఉంటుందన్నారు. యువత చెడు వ్యసనాలకు అలవాటు పడి చట్ట వ్యతిరేక కార్య కలాపాలకు పాల్పడుతూ భవిష్యత్తు నాశనం చేసుకుంటున్నారని అన్నారు. గతంలో ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి అక్రమ రవాణా చేసిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, వారితో పాటు గంజాయి అమ్మే వారిపై మరియు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. యువత, ప్రజలు మీమీ చుట్టుపక్కల గాని మీ కాలనీ లో కానీ ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు, సోషల్ మీడియాలో వస్తున్న అనేక వెబ్‌సైట్ల ద్వారా సైబర్ నేరగాళ్లు నేరాలకు పాల్పడుతున్నారని, సైబర్ నేరాలు ఎక్కువ అవుతుండడంతో రామగుండం సైబర్ క్రైమ్స్ పోలీసులు సైబర్ నేరాలపై అవగాహన కల్పిస్తున్నామని సీఐ అన్నారు. ఈ తనిఖీ లలో ఎస్ఐ రమేష్, భూమేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. తదితరులు ఉన్నారు.

# పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి

**కన్విక్షన్ శాతం పెంచాలి**
**గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలి**
**రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా.,**

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పదే పదే నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలని పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ,అన్నారు. జులై నెల నేరా సమీక్షలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శుక్రవారం నాడు కమిషనరేట్ కార్యాలయ ములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్, ఎసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్, డివిజన్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్‌షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోద్కెన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి, రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, గతం లో జరిగిన తప్పిదాలు, భవిష్యత్తు లో కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదల్కెన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు. అదేవి దంగా నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .... కేసుల దర్యాప్తులో విషయంలో అధికారులు ప్రస్తుతం అందుబాటులో వున్న టెక్నాలజీతో పాటు, శాస్త్రీయ పద్ధతిను కూడా అనుసరిస్తూ దర్యాప్తు చేపట్టాలి. గతం లో నమోదైన పెండింగ్ లో వున్న కేసులను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రధానంగా మహిళలపై జరిగిన నేరాలకు సంబంధించి కేసుల్లో దర్యాప్తు పారదర్శకంగా నిర్వహించి వేగవంతం చేయడంతో పాటు, నిందితులకు కోర్టులో శిక్షలు పడేవిధంగా తగు సాక్ష్యాధారాలను కోర్టుకు అందజేయాల్సింది గా అలాగే మహిళలు, బాలికల మిస్సింగ్ కేసుల్లో అధికారులు వేగం స్పందించాలని తెలిపారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్ఫోర్స్మెంట్ వర్క్ చేస్తే నేరాల నియంత్రణ, ప్రజల తో మంచి సత్సంబంధాలు పెరుగుతాయి. ప్రాపర్టీ కేసులలో రికవరీ శాతం పెరగాలి. ఎవరైతే మరల మరల దొంగతనాలకు పాల్పడడం, నకిలీ విత్తనాలు అక్రమ రవాణా, సరఫరా, రాబరీ, డెకైట్, గంజాయి ఇతర నేరాలకు పాల్పడిన వారిపై "గ్యాంగ్ ఫైల్స్" ఓపెన్ చేయాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు రోడ్డు సేఫ్టీ విభాగంతో కల్సి పనిచేయాలని, ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించడంతో పాటు రోడ్డు ప్రమాదాలకు గల కారణాలపై విశ్లేషణ చేసి ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు చేపట్టాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రాఫిక్ రూల్స్ ఉల్లాంఘన కాంటాక్ట్, నాన్ కాంటాక్ట్ చాలన్స్ విధించాలని సూచించారు.ప్రస్తుతం సైబర్ క్రైమ్స్ అనేది ఒక పెద్ద సమస్య. సైబర్ క్రైమ్స్ పై శ్రద్ధ పెట్టాలి. ప్రజలు అవగాహన పరుస్తూ పోలీస్ అధికారులు సైబర్ క్రైమ్స్ పై అవగాహన ఉండి నేరాల నివారణకు, దర్యాప్తు కు సిద్ధంగా ఉండాలి. చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలకు పాల్పడిన చట్టపరమైన కఠినమైన చర్యలు తప్పవని గంజాయి నియంత్రణ కు ప్రత్యేక టీమ్ లు ఏర్పాటు చేయాలి. గంజాయి అక్రమ రవాణా, నిల్వ, సరఫరా, సేవించడంపై నిఘా, నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలని, నిందితులను పట్టుకొని కేసులు నమోదు చేసి జైలు కి పంపాలి. అదేవిదంగా చట్ట విరుద్ధంగా ఎవరు పనిచేసిన ఎవరిని వదిలి పెట్టేది, ఉపేక్షించేది లేదు అని హెచ్చరించారు.వినాయక నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికరులను ఆదేశించారు. విగ్రహాల ప్రతిష్టాపన విషయంలో నిర్వాహకులతో ముందుగానే సమావేశాలు ఏర్పాటు చేయాలని, ఎక్కడా శాంతిభద్రతల సమస్య తలెత్తనివ్వొద్దన్నారు. మండపాల్లో డీజే ఏర్పాటుకు అనుమతి లేదని, ప్రతి మండప నిర్వాహకుల వివరాలు తీసుకోవాలన్నారు. మండపం వద్ద తప్పనిసరిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేయాలన్నారు. సమస్యాత్మక ప్రాంతాల్లో బందోబస్తు ఏర్పాటు చేయాలని, కీలక ప్రదేశాల్లో పికెట్లు ఏర్పాట్లు చేయాలన్నారు . విగ్రహం ఏర్పాటు నుంచి నిమజ్జనం వరకు నిర్వాహకులదే బాధ్యత అని, నిమజ్జనానికి అవసరమైన ఏర్పాట్లపై సంబందిత శాఖలతో సమన్వయం చేసుకోవాలన్నారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెట్టినా, ఇతరులకు పంపించినా క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. కమీషనరేట్ పోలీసు కార్యాలయంలో సోషల్ మీడియా సెల్, కంట్రోల్ రూమ్ ప్రత్యేక బృందం ఏర్పాటు చేశామని నిరంతరం సామాజిక మాధ్యమ పోస్టులను పరిశీలిస్తామని సీపీ తెలిపారు. రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో 2025 సంవత్సరం లో ఇప్పటి వరకు గంజాయి నియంత్రణ, నిర్మూలనలో భాగంగా గంజాయి అక్రమ రవాణా, సరఫరా ప్రత్యేక నిఘా, ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకొని గంజాయి నియంత్రణ చేస్తూ పెద్దపల్లి జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 157.102 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 7763420/-, మంచిర్యాల జోన్ పరిధిలో 34 కేసులలో 98 మందిని అరెస్ట్ చేయడం జరిగింది. 34.541 కిలోల గంజాయి సిజ్, దాని విలువ 1669675/- రూపాయలు ఈ కేసు లలో నిందితులను పట్టుకోవడం లో కృషి చేసిన స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, గోదావరిఖని 2 టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, యాంటీ నార్కోటిక్ ఇన్స్పెక్టర్ రాజ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, అంతర్గం ఎస్ఐ వెంకట్ స్వామి, మంచిర్యాల ఎస్ ఐ తిరుపతి, ఏ ఎస్ఐ -03, హెడ్ కాన్స్టేబుల్ -01, కాన్స్టేబుల్స్ -15 హోం గార్డ్స్ -01 లకు సీపీ క్యాష్ రివార్డ్ అంద చేయడం జరిగింది.పోలీస్ శాఖ, రామగుండం పోలీస్ కమీషనరేట్ ప్రతిష్ట కు భంగం కలిగించే విధంగా విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే సహించేది లేదని శాఖ పరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీస్ అధికారుల పనితీరుపైనే రామగుండము పోలీస్ కమిషనరేట్ కీర్తి ప్రతిష్టలు ఆధారపడి వుంటాయని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఎ .భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి,గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్, పెద్దపల్లి ఏసీపీ జి. కృష్ణ, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ట్రాఫిక్ ఏసిపి శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, కమీషనరేట్ పరిది ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, సిసి హరీష్ పాల్గొన్నారు.


# ప్రజా సమస్యల పరిష్కారానికై సిపిఎం పోరాడుతుంది

**- కామ్రేడ్ జి నాగయ్య సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు**

**అగ్నిధార న్యూస్ మంథని :** సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మంథని మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి గ్రామాలలో సిపిఎం బృందం పర్యటించి ప్రజా సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను పరిశీ లించి అక్కడనుండి కాకర్లపల్లి దళితులతో గ్రామం వరకు పాద యాత్ర నిర్వహించి గ్రామంలో సభ నిర్వహించారు. ప్రజలు సమ స్యలతో కూడిన వినతి పత్రాలను సిపిఎం బృందానికి అందజేశా రు. అనంతరం మంథని కేంద్రంలో ప్రజాసంఘాల కార్యాలయా న్ని కామ్రేడ్ నాగయ్య రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ జి నాగయ్య మాట్లాడుతూ... రెడ్డి చెరువు ప్రభుత్వ భూములను భూమిలేని కాకర్లపల్లి నిరుపేద దళితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే సూరయ్య పల్లి గ్రామంలో 40 మంది ముది రాజు కుటుంబాలు ఉంటున్నాయని వీరి ప్రధాన వృత్తి చేపల పట్టడం కానీ వీరికి సొసైటీ చెరువు లేకపోవడం విచారకరమని అన్నారు. ప్రధాన వృత్తి లేకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. గత్యంతరం లేక వలస కూలీలుగా మారుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ అధికారులు స్పందించి వీరు చేపలు పట్టుకోవడానికి చెరువును చూపించాలని డిమాండ్ చేశారు. గతంలో ఇచ్చిన భూములకు ఇప్పటివరకు పట్టాలు ఇవ్వలేదని వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ముదిరాజులు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా చాలా సమస్యలను ప్రజలు సిపిఎం బృందానికి మొరపెట్టుకున్నారని కొత్త పింఛన్లు ఇవ్వాలని పింఛన్లను పెంచాలని ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని గ్యాస్ బిల్లులు అందించాలని ఇందిరమ్మ ఆత్మీయ భరోసా సహాయం విడుదల చేయాలని ఇంకా గ్రామాలలో డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వీటిని వెంటనే పరిష్కరించాలని అధికారు లను డిమాండ్ చేశారు. లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను పరిష్కరించే వరకు పోరాటాలు నిర్వహిస్తా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వై యాకయ్య, కార్యదర్శి వర్గ సభ్యులు వేల్పుల కుమారస్వామి, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, సిపిఎం నాయకులు ఆర్ల సందీప్, గొర్రెంకల సురేష్, మంథని లింగయ్య, బాబు రవి, నక్క శేఖర్, వివేక్, రాజయ్య, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబ ఇంటి నిర్మాణానికి చేయూత

**ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలం అజిలాపూర్ గ్రామానికి చెందిన కలకొండ విజేందర్ తండ్రి మల్లయ్య నిరుపేద కుటుంబానికి చెందిన వారు కావడంతో వారు నిర్మించుకున్న ఇంటి నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోవడం జరిగింది. స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు సిద్ధ గొని రమేష్ గౌడ్ ద్వారా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ రాష్ట్ర వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ నీ సంప్రదించగా వెంటనే స్పందించి తన ట్రస్ట్ ద్వారా సిమెంట్ ఇప్పించడం జరిగింది. నిరుపేద కుటుంబానికి సహకరించిన ఉప్పల వెంకటేష్ కి మరియు సభ్యులు రమేష్ గౌడ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సిద్ధగోని రమేష్ గౌడ్, పరమేష్, ఆంజనేయులు కుమార్, శివ,బుచ్చయ్య, వెంకయ్య, టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిడికె 11వ ఇంక్లైన్ ను సందర్శించిన డైరెక్టర్ ఇ అండ్ ఎం సత్యనారాయణ.

**ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో డైరెక్టర్ కు సన్మానం.**

**అగ్నిధార న్యూస్ (రామగుండం):** సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కు డైరెక్టర్ ఇ అండ్ ఎం గా ఉన్న సత్యనారాయణ సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికె 11వ ఇంక్లైన్ ను సందర్శించిన సంధర్బంగా ఏఐటియుసి ఫిట్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. శు క్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఐటియుసి ఆర్జీ వన్ జి.ఎం.కమిటి మెంబర్ సిద్దమల్ల రాజు, ఫిట్ సెక్రటరీ నాయిని శంకర్, సహాయ కార్యదర్శి గొడిశల నరేశ్ లు డైరెక్టర్ కు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ జిడికె 11వ ఇంక్లైన్ సింగరేణి లో పెద్ద మిషన్ మైనింగ్ అని ఎక్కువ సంఖ్యలో కార్మికులు క్రమ శిక్షణ తో విధులు నిర్వహిస్తున్నారని వారందరికి అభినందనలు తెలుపుతున్నానని, నన్ను సన్మానించిన ఏఐటియుసి ఫిట్ కమిటీ నాయకులకు కృతజ్ఞతలు అని, ఈ మైన్ లో ఫిట్ ఇంజనీర్ గా విధులు నిర్వహించానని తన జ్ఞాపకాలను గుర్తు చేశారు. కార్మికులందరు కష్టపడి ప్రమాదాలు లేని బొగ్గు ఉత్పత్తి ని సాధించి సంస్థ ను పది కాలాల పాటు రక్షించుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఈ నెల చివర్లో పదవి విరమణ చేస్తున్న సందర్భంగా డైరెక్టర్ కు సన్మానం చేయడం జరిగిందని ఏఐటియుసి నాయకులు పేర్కొన్నారు. డైరెక్టర్ గారు తన శేష జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని వారు ఆకాంక్షించారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శంకరయ్య, వెంకటేశ్వర్లు, పొన్నం రంజిత్, కండె కీర్తి శేఖర్, గోస్కుల శ్రీనివాస్, తిరుపతి, సురేష్, రాజెందర్, శ్రీ కాంత్, రమేశ్, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## ఖని ఫోటోగ్రాఫర్ కు సత్కారం




**అగ్ని ధార న్యూస్,( రామగుండం) :** గోదావరిఖని కి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ గూడూరు శ్యాంసుందర్ ను తోటి ఫోటోగ్రాఫర్స్ ఘనంగా సత్కరించారు.శుక్రవారం పెద్దపల్లి నందన గార్డెన్ లో పెద్దపెల్లి జిల్లా ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 186వ ప్రపంచ ఫోటో గ్రాఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్కే హుస్సేన్ హాజరై శ్యాంసుందర్ కు శాలువా కప్పి సత్కరించారు.జ్ఞాపిక బహూకరించారు.ఈ కార్యక్రమం లో లడే రవి,భీముడి మాధవరెడ్డి,పోతుపెద్ది రాజేష్ రెడ్డి,మహిమల కేదార్ రెడ్డి,పల్లెర్ల ఉదయ్ గౌడ్,తుమ్మ చందు,అప్పసు రామన్న,పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇర్ఫాన్,జిల్లా కోశాధికారి అల్లం సతీష్ కుమార్,పెద్దపల్లి గోదావరిఖని రామగుండం మంచిర్యాల్ నుంచి అధిక సంఖ్యలో ఫోటోగ్రాఫర్స్ పాల్గొన్నారు.

## సినిమా కార్మికులకు22.5.శాతం. పెరిగిన వేతనాలు..

**18 రోజుల నుండి ఐక్యతతో సమ్మె.**
**ఆందోళన కార్యక్రమాలు విజయవంతం చేసిన సినీ కార్మికులకు ఏఐటీయూసీ విప్లవ జేజేలు.**
**సమస్యల పరిష్కారానికి పోరాటాలే మార్గం**
**ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీమెంబర్ కడారి సునీల్**



**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 18 రోజుల నుండి సినిమా కార్మికులకు వేతనాలు పెరగాలని పనికి భద్రత కావాలని. అణిచివేత అరాస్మెంట్ తగ్గాలనీ. సినిమా కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని. సినీ పరిశ్రమ నిర్మాతలు సినిమా కార్మికులను ఉద్యోగులుగా పరిగణించి వారి ఆత్మ గౌరవానికి బంగం కలగకుండా చూడాలని. సినిమా కార్మికులు చేసిన ఆందోళన సమ్మె ఫలి తంగా వేతనాలు ఉద్యోగ భద్రత 22. 5% అగ్రిమెంట్కు పరిశ్రమ నిర్మాతలు రావడం సమ్మె పోరాట ఆందోళన ద్వారా హక్కులుసాధించుకున్న సినీ కార్మిక వర్గానికి ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ కమిటీ మెంబర్ కడరీ సునీల్ కార్మికులకు విప్లవ జేజేలు తెలియజేశారు.. చర్చలు జరగడానికి సహకరించిన ఎఫ్ డి సి చైర్మన్ దిల్ రాజు లేబర్ ఆఫీసర్ ఫెడరేషన్ అధ్యక్షులు అనిల్ కి ధన్యవాదాలు తెలియజేశారు ఐక్యత కొనసాగించాలని పిలుపు నిచ్చారు.

# టీయూ డబ్ల్యూజే (ఐజేయు) సభ్యత్వానికి మూకుమ్మడి రాజీనామాలు

**అగ్నిధార న్యూస్ మంథని :** టీయు డబ్ల్యూజే (ఐజేయు) ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యత్వాలకు వివిధ పత్రికల్లో పని చేస్తున్న పాత్రికేయులు మూకుమ్మడి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. శుక్రవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సర్వసభ సమావేశం డివిజన్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. టీయూడబ్ల్యూజే సంఘం, సంఘ ప్రతినిధుల ఏకపక్ష నిర్ణయాలకు విసిగి పోయామని ఆ సంఘానికి దూరంగా ఉండాలని డివిజన్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. మంథని సాక్షి ఆర్సీ ఇంచార్జ్, మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరి శ్రీనివాస్, డివిజన్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, ముత్తారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కొడారి మల్లేష్ యాదవ్, దిశ ఆర్సి ఇంచార్జ్, క్లబ్ సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్, జనం సాక్షి ఆర్సి ఇంచార్జ్, డివిజన్ క్లబ్ సహాయ కార్యదర్శి మాటెటి కుమార్, టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ సభ్యులు ఏలువాక కుమార్, అనుము వీరస్వామి తో పాటు ముత్తారం మండల ప్రెస్ క్లబ్ కు చెందిన పదిమంది సభ్యత్వాలకు రాజీనామాలు చేశారు. మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులు మహావాది సతీష్, చిలువేరు మహేందర్, తాటి వాసు గౌడ్, తూర్పాటి రాము, అగ్నిధార ఆర్సీ ఇంచార్జ్ చిలివేరు సందీప్ తో పాటు ఇతర జర్నలిస్టు సంఘాల సభ్యులు టియుడబ్ల్యూ సంఘం సభ్యులు తమ సభ్యత్వాలకు రాజీనామా చేశారు.



**డబ్ల్యూఐజే సంఘంలో భారీ చేరికలు :**

మంథని డివిజన్ ప్రెస్ క్లబ్, ముత్తారం ప్రెస్ క్లబ్ కు చెందిన టీయూడబ్ల్యూజే, డీజే ఎఫ్.. సంఘానికి రాజీనామా చేసి పలువురు పాత్రికేయులు డబ్ల్యూజే ఐ సంఘంలో పెద్ద ఎత్తున చేరి సభ్యత్వాలు స్వీకరించారు. డబ్ల్యూజేఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు తాడూరి కరుణాకర్, రాష్ట్ర కార్యదర్శి శివనాది ప్రమోద్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి సత్యనారాయణ ల ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్నారు.

# శ్రావణ మాసంలో వచ్చే బహుళ అమావాస్య పోలాల అమావాస్య

**అగ్నిధార న్యూస్ మంథని :** ఈ పోలాల అమావాస్య వ్రతంకు ఎంతో విశిష్టత ఉంది. సౌభాగ్యం కోసం, పిల్లల యోగ క్షేమాల కోసం, తమ కుటుంబం కోసం శ్రావణ అమావాస్యనాడు పోలాల అమావాస్య వ్రతం ఆచరిస్తారు. శనివారం ఈ వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకుంటారు. ఇది ప్రాంతాచారం. గృహాచారం ఉన్నవారు పూజించే వ్రతం.



**పోలాల అమావాస్య పూజా విధానం:**

పూజచేసే చోట శుభ్రంగా అలికి, వరిపిండితో ముగ్గువేసి, ఒక కందమొక్కను వుంచి, దానికి పసుపుకొమ్ము కట్టిన నాలుగు తోరాలను అక్కడ వుంచి, ముందుగా వినాయకుడికి పూజను చేయాలి. కందమొక్క దొరకని పక్షంలో కందపిలక పెట్టి పూజ చేసుకొనవచ్చును. తర్వాత మంగళగౌరీ దేవిని కానీ, సంతానలక్ష్మిని కానీ ఆ కందమొక్కలోకి ఆవాహనచేసి షోడశోపచార పూజను చేయవలెను. తొమ్మిది పూర్ణం బూర్లు, తొమ్మిది గారెలు, తొమ్మిది రకముల కూరగాయలతో చేసిన ముక్కల పులుసు అమ్మవారికి నైవేద్యంగా సమర్పించాలి. తదుపరి కథను చదువుకొని కథా అక్షతలను శిరస్సున ధరించాలి. ఆ తర్వాత కందమొక్కకు ఒక తోరాన్ని కట్టి, మరొకటి తను మెడలో కట్టుకుని, మిగిలిన తోరాన్ని సంతానం మొలలో కట్టాలి. సంతానం ఇంకా లేనివారు అక్కడ ఉన్న పిల్ల కందమొక్కకు సమర్పించ వచ్చును. అనంతరం ముత్తయిదువును పూజించి నైవేద్యం పెట్టని తొమ్మిది పూర్ణంబూర్లు, ఒక తోరాన్ని, ఆమెకు వాయనంగా సమర్పించి దీవెనలు అందుకోవాలి. సంతాన క్షేమం కోసం స్త్రీలు ఆచరించే ఈ పూజలో పూర్ణం బూర్లు, గారెలు, తొమ్మిది రకముల కూరగాయలతో చేసిన ముక్కల పులుసు అమ్మవారికి నివేదిస్తారు. ఆడపిల్ల కావాలనుకునేవాళ్ళు ( ఉన్నవాళ్ళు) గారెలు సమర్పించాలి. మగపిల్లవాడు కావాలనుకునే వాళ్ళు బూరెలు (ఉన్నవాళ్ళు) అమ్మవారికి సమర్పించాలి.

**పోలాల అమావాస్య వ్రత కథ:**

పూర్వం పిల్లలమఱ్ఱి అనే గ్రామంలో సంతానరామావధానులు అనే స్మార్తపండితుడు ఉండేవాడు. ఆయనకు ఏడుగురు మగపిల్లలు. అందరికీ పెళ్లిళ్ళయి, కోడళ్ళు కాపురానికి వచ్చారు. పెద్దకోడళ్ళు ఆరుగురికీ పిల్లలు పుట్టారు గానీ, చిన్నకోడలు సుగుణకు మాత్రం పిల్లలు పుట్టడం, వెంటనే చనిపోతూండడం జరిగేది. అలా ఆరుసార్లు జరిగింది. ఆ కారణంగా ఏ కోడలికీ ఆ ఆరు సంవత్సరాలూ 'పోలాల అమావాస్య వ్రతం' చేసుకోవడం కుదరలేదు. అందుచేత సుగుణంటే వారికి చాలా కోపం. సూటిపోటి మాటలతో బాధించేవారు. ఏడవ సంవత్సరం సుగుణ మరోసారి గర్భవతి అయింది. ఈ సారి సుగుణను పిలవకుండా వ్రతం చేసుకోవాలని పెద్దకొడళ్ళు నిర్ణయించుకున్నారు. సరిగ్గా శ్రావణ అమావాస్యనాడు సుగుణకు ప్రసవమై, మృతశిశువును కంది. ఈ సంగతి తోటికోడళ్ళకు తెలిస్తే తనను వ్రతానికి పిలవరని తలచి, చనిపోయిన బిడ్డను తన గదిలో దాచి, ఎవరికీ అనుమానం రాకుండా తన కడుపు దగ్గర చిన్న గుడ్డలమూట వుంచి తన తోటికోడళ్ళతో కలిసి 'పోలాల అమావాస్య వ్రతాన్ని' ఆచరించింది. ఆ తర్వాత తన ఇంటికి వచ్చి మరణించిన తన పుత్రుని ఎత్తుకుని కన్నీటితో స్మశానానికి వచ్చి, గతంలో తన పుత్రుల సమాధుల దగ్గర కూర్చుని, కన్నీరు మున్నీరుగా విలపించ సాగింది. అప్పటికి బాగా చీకటి పడింది. ఆ సమయంలో గ్రామ సంచారానికి బయలు దేరిన పోలాలమ్మదేవి, సుగుణ దగ్గరకు వచ్చి 'ఎందుకు రోదిస్తున్నావు' అని అడిగింది. సుగుణ తన కన్నీటి కథను వివరించి చెప్పింది. పోలాలమ్మదేవి జాలిపడి, ' సుగుణా.., బాధపడకు. నీ పుత్రుల సమాధుల దగ్గరకు వెళ్లి, ఏ పేర్లయితే నీ పిల్లలకు పెట్టాలను కున్నావో ఆ పేర్లతో వారిని పిలు' అని చెప్పి మాయమైపోయింది. సుగుణ వెంటనే ఆ సమాధుత దగ్గరకు వెళ్లి తన పుత్రులను పేరుపేరునా పిలిచింది. వెంటనే ఆ సమాధుల నుంచి ఆమె పిల్లలు సజీవంగా లేచివచ్చి తమ తల్లిని కౌగిలించుకున్నారు. సుగుణ ఆనందంగా వారిని దగ్గరకు తీసుకుని, వారిని వెంటబెట్టుకుని ఇంటికి వచ్చి జరిగినదంతా తన తోటికోడళ్ళకు చెప్పింది. అందరూ సంతోషించారు. ఆనాటి నుండి ప్రతి శ్రావణ అమావాస్య నాడు ఈ వ్రతాన్ని ఆచరిస్తూ, పిల్లా,పాపలతో ఆనందమయ జీవితాన్ని అనుభవించి తరిస్తారు.

# బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం

**- పాల్గొన్న పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలో శుక్రవారం జరిగిన భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి పెద్దపల్లి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....మంథనిలో రైతాంగం ఎదుర్కొంటున్నటువంటి యూరియా సమస్యలను గురించి చెప్పడం జరిగింది. రైతన్నలు రోజంతా లైన్ లో నిలబడ్డ కనీసం మూడు బస్తాల యూరియా కూడా అందించనటువంటి దౌర్భాగ్యకరమైన స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. కేంద్రం నుంచి యూరియా అన్ని రాష్ట్రాలకు డిమాండ్ కు తగ్గట్టుగా సప్లై చేస్తా ఉంటే తెలంగాణలో మాత్రం యూరియా అడ్డదారి పడుతుందని చిన్న,సన్నకారు రైతుల పొలాలు ఎండబెడుతుంద ని టిఆర్ఎస్ ప్రభుత్వ హయాం తరహా లోనే యూరియా కోసం రైతన్నలు చెప్పులు లైన్లో పెట్టి పడిగాపులు కాయాల్సిన పరిస్థితులు ఈ కాంగ్రెస్ హయాంలో పునారావృతం అవుతున్నా యని వాపోయారు. అధికారులు మాత్రం ఇంత జరుగుతున్నా రైతులకు యూరియా సరిపడా అందిస్తున్నామని అబద్ధాలు చెప్పడం నిజంగా హాస్యాస్పదంగా ఉందని ఉన్నారు. వెంటనే అక్రమ యూరియా సరఫరాలు ఆపేసి చిన్న సన్న కారు రైతన్నలకు వ్యవసాయానికి ఎంత యూరియా అవసరమో



అంత యూరియా ఎలాంటి కోతలు లేకుండా సప్లై చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్ని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేయడం జరిగిందన్నారు. లేని పక్షంలో రానున్న కాలంలో వ్యవసాయ సంబంధిత కార్యాలయాలను,వ్యవసాయ సహకార కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్, అసెంబ్లీ కో కన్వీనర్ నాంపల్లి రమేష్, పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్, పార్టీ సీనియర్ నాయకులు నారమల్ల కృష్ణ, మల్లేష్, బూడిద తిరుపతి, కోరబోయిన మల్లికార్జున్, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, పట్టణ ఉపాధ్యక్షుడు ఆకుల అరుణ్, పట్టణ కార్యదర్శి పార్వతి విష్ణు, దూడపాక రోజా, మాచిడి శ్రీధర్, పట్టణ కోశాధికారి వోడ్నాల శ్రీనివాస్, నాయకులు వోజ్జల మురళీకృష్ణ,గుడ్ల గురువేష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన ఎఎస్ఐ కుటుంబ సభ్యులకు భద్రత చెక్ అందజేత

**పోలీస్ కుటుంబాలకు అండగా నిలుస్తాం**

**: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపిఎస్.,**

**అగ్నిధార న్యూస్,( రామగుండం):** రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ రామకృష్ణపూర్ పోలీస్ స్టేషన్ లో ఎఎస్ఐ గా విధులు నిర్వహిస్తూ ఎం. వెంకట్ రెడ్డి, ఎఎస్ఐ-70 అనారోగ్యంతో మరణించగా ఆయన భార్య శ్రీలత కి భద్రత ఎక్స్గ్రేషియా 8,00,000/- రూపాయల చెక్ ను శుక్రవారం రోజున రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయం లో వారికి అందజేశారు. ఈ సందర్భంగా మరణించి ఎ ఎస్ ఐ కుటుంబ ప్రస్తుత స్థితిగతులను సీపీ అడిగి తెలుసుకోవడంతో పాటు, వారి కుటుంబానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రభుత్వపరంగా అందాల్సిన ఇతర బెనిఫిట్లను తక్షణమే అందజేసేవిదంగా చూస్తామని తెలియజేశారు. పోలీస్ సిబ్బంది కుటుంబాల సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చడం తో పాటు వారి కుటుంబాలకి అండగా ఉంటామని సీపీ అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏఓ శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లాకుంట పోచలింగం పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలి

**- జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్**

**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి :** ఆగస్టు 31, 2025 లోపు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి క్రింద ఉన్నత చదువుల కై అందించే ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా ఎస్సీ విద్యార్థుల ఉన్నత చదువులకు అందించే ఆర్థిక సహాయానికి అర్హులైన వారు (ఏదైనా 4 సంవత్సరాల డిగ్రీ చదివిన/చివరి సంవత్సరం చదువుతున్న) వారి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని,అమెరికా, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, కెనడా, న్యూజిలాండ్, జర్మనీ జపాన్, సింగపూర్, సౌత్ కొరియా, మొదలగు దేశాలలో ఉన్నత చదువు చదివేందుకు వెళ్ళేవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అభ్యర్థి పీజీ చదివేందుకు గ్రాడ్యుయేషన్ లో 60% కంటే ఎక్కువ మార్కులు వచ్చి ఉండాలని, కుటుంబ వార్షిక ఆదాయం 5 లక్షల రూపాయల లోపు ఉండాలని టోఫెల్ జి.ఆర్.ఈ. జి మ్యాట్ లలో అర్హత కలిగి ఉండడంతో పాటు పాస్ పోర్ట్ కలిగి ఉండి విదేశీ విద్యాలయంలో ప్రవేశం పొంది ఉండాలని తెలిపారు. ఆసక్తి గల పెద్దపల్లి జిల్లాలోని ఎస్సీ అభ్యర్థులు ద్వారా ఆగస్టు 31 లోగా దరఖాస్తులు చేసుకోవాలని ఉప సంచాలకులు ఎస్సీ అభివృద్ధి శాఖ బి.వినోద్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## ప్రధానోపాధ్యాయులుగా రావడం చాలా సంతోషంగా ఉంది

**- ఈదులపల్లి నరసింహారావు**



**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని మండలంలోని చిల్లపల్లి యుపిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఈదులపల్లి నరసింహారావు ఈ నెల 21 గురువారం రోజున ప్రభుత్వం చేపట్టిన ప్రమోషన్ లలో భాగంగా ప్రధానోపాధ్యాయులుగా పదోన్నతి పొంది మంథని మండలంలోని ఆరెంద జడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంప్లెక్స్ హెచ్ఎం గా శుక్రవారం రోజున బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ....ప్రధానోపాధ్యాయులుగా ఇక్కడికి రావడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు సువార్త, గియసుద్దీన్, మమత, పద్మజ, శ్రీలత, ప్రమీల, సిఆర్పి మల్లన్న, అమన్ పాల్గొన్నారు.

## మంథని జోన్ స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం

**- సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 4 వరకు జరుగనున్న మంథని జోన్ స్థాయి క్రీడలు**

**- మంథని జోన్ అధ్యక్షులు,ఎంఈఓ దాసరి లక్ష్మీ**

**అగ్నిధార న్యూస్ మంథని :** మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హై స్కూల్ లో శుక్రవారం మంథని జోన్ స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ యొక్క సమావేశం జెడ్పిహెచ్ఎస్ (బాలికల)మంథని ప్రధానానోపాధ్యాయురాలు ఎస్.సునీత అధ్యక్షతన జరుగగా, ఈ సమావేశంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ తెలంగాణ క్యాలెండర్ ను అనుసరించి మంథని జోన్ స్థాయి క్రీడలు నిర్వహించుటను నిర్ణయించారు. మంథని జోన్ స్థాయి క్రీడలను సెప్టెంబర్ 2 నుండి సెప్టెంబర్ 4 వరకు జరుపనున్నారు. ఇందులో 02.09.2025 తేదీన బాలికల అండర్ -14,అండర్ -17 కబడ్డీ , కోకో, వాలీబాల్ క్రీడలు జరుగగా, 03.09.2025 తేదీన బాలుర అండర్ -14, అండర్ -17 కబడ్డీ , కోకో, వాలీబాల్ క్రీడలు, 04.09.2025 తేదీన అండర్ -14, అండర్ -17 బాలికల అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించనున్నట్లు మంథని జోన్ అధ్యక్షురాలు,ఎంఈఓ దాసరి లక్ష్మీ,ఎస్ జి ఎఫ్ మంథని జోన్ కార్యదర్శి కొమిరోజు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో వ్యాయామ ఉపాధ్యాయులు డి.రవి,కవిత, రేణుక, సమ్మయ్య, సతీష్, వెంకటేష్, శిరీష, సతీష్ లు ,మంథని, ముత్తారం, రామగిరి, కమాన్పూర్ మండలాల నుండి 12 మంది వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాటూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులు




**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** మాటూర్ గ్రామం మండల్ రాయికోడ్ ఇంకుడు గుంతలు తీయించడం జరిగింది ప్రతి ఒక్కరూ ఇంకుడు గుంత నిర్మించుకోవటం వల్ల భూగర్భ జలాలు అడగండి పోకుండా ఉంటాయని ప్రతి ఒక్కరు కూడా ప్రభుత్వం ఇచ్చే పథకాలను సద్వినియం చేసుకోవాలని ఏ పి ఓ రమేష్ గ్రామ పంచాయతీ సెక్రెటరీ జావిద్ పాషా మాటూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ మక్సూద్ సీనియర్ మేటి బి తిప్పరాజు నాగయ్య శివకుమార్ కే నిర్మలమ్మ రోజమ్మ రత్నమ్మ లాజర్ లాలయ్య గౌతం కుమార్ వీరేందర్ ప్రశాంత్ రామప్ప గ్రామ సంఖ్య సభ్యులు గ్రామ యువజన సంఘాల నాయకులు తలిదారులు పాల్గొన్నారు.

## విద్యాబాలన్‌పై అలాంటి ముద్ర.. అదెంతవరకు న్యాయం?



"సినిమా అంటే ఒక సెలబ్రేషన్. కమర్షియాలిటీ కూడా. అయితే ఈ తరహా చిత్రాలతో పాటు ఒక్కొక్కసారి మనల్ని ఆలోచింపజేసే 'పరదా'లాంటి చిత్రాలు కూడా రావాలి. 'పరదా' చాలా కొత్త కథ. నిజాయితీగా చెప్పే ప్రయత్నం చేశాం. ప్రేక్షకులు మా సినిమాను ఆదరిస్తారనే నమ్మకం ఉంది. ఫ్యామిలీస్‌తో కలిసి చూడాల్సిన సినిమా ఇది" అని హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ అన్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, సంగీత, దర్శన, రాజేంద్రప్రసాద్, రాగ్ మయూర్ ఇతర కీలక పాత్రల్లో నటించిన చిత్రం 'పరదా'. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్ అండ్ డీకే సపోర్ట్‌తో 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కాండ్రేగుల దర్శకత్వంలో శ్రీనివాసులు పీవీ, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకాడ నిర్మించిన ఈ చిత్రం నేడు (శుక్రవారం) విడుదలవుతోంది. ఈ సందర్భంగా గురువారం విలేకరుల సమావేశంలో అనుపమా పరమేశ్వరన్ చెప్పిన సంగతులు.

**కనెక్ట్ అయ్యా..**

'పరదా'లాంటి కథలు తెలుగులోనే కాదు... భారతీయ సినిమాలోనూ చాలా అరుదు. ఈ తరహా ఫ్రెష్ కాన్సెప్ట్‌తో కూడిన కథ నా దగ్గరకు రాలేదు. అందుకే దర్శకుడు ప్రవీణ్ కథ చెప్పినప్పుడు ఎమోషనల్‌గా కనెక్ట్ అయ్యాను. ఒక అమ్మాయి మాత్రమే దాన్ని అర్థం చేసుకోగలదు. 'పరదా' ఒక బోల్డ్ అటెంప్ట్. ఈ సినిమా చూస్తున్నప్పుడు ఎవరైనా ఒక్క సెకండ్ ఆలోచించగలిగినా అది సక్సెస్‌గా భావిస్తాను.



### చిరు-బాబీ మరో సినిమా..
## అఫీషియల్ పోస్టర్ రిలీజ్

'భోళా శంకర్' వచ్చి రెండేళ్లు దాటిపోయింది. ఆ సినిమా ఫలితం వల్ల ఆలోచనలో పడిపోయిన చిరంజీవి రూట్ మార్చారు. 'విశ్వంభర' మొదలుపెట్టారు. అయితే ఇది భారీ బడ్జెట్ చిత్రం కావడంతో లేట్ అవుతూ వస్తోంది. మరోవైపు అనిల్ రావిపూడి దర్శకత్వంలోనూ ఓ చిత్రం చేస్తున్నారు. దీనికి 'మన శంకర వరప్రసాద్ గారు' అనే టైటిల్ ఫిక్స్ చేశారు. అలానే శ్రీకాంత్ ఓదెలతోనూ ఓ మూవీ కమిట్ అయ్యారు. ఇప్పుడు మరో ప్రాజెక్ట్ కన్ఫర్మ్ చేశారు. ఈ మేరకు అధికారిక ప్రకటన వచ్చింది. రెండో ఇన్నింగ్స్‌లో చిరు సినిమాలు చేస్తున్నారు గానీ సరైన ఫలితాలు రావట్లేదు. ఈ క్రమంలోనే వచ్చి మంచి కమర్షియల్ హిట్ అయిన సినిమా 'వాల్తేరు వీరయ్య'. ఈ చిత్రానికి బాబీ దర్శకుడు. ఇప్పుడు మరోసారి చిరుని డైరెక్ట్ చేసే ఛాన్స్ బాబీ అందుకున్నాడు. యష్ 'టాక్సిక్', దళపతి విజయ్ 'జననాయగన్' చిత్రాల్ని నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్.. చిరు-బాబీ కొత్త చిత్రాన్ని తెరకెక్కిస్తోంది. 'మెగా 158' పేరుని ఈ ప్రాజెక్టుకి వర్కింగ్ టైటిల్‌గా నిర్ణయించారు. నెత్తురు-గొడ్డలిని పోస్టర్‌లో చూపించారు. చూస్తుంటే ఇది యాక్షన్ మూవీలా అనిపిస్తుంది. మరి షూటింగ్ ఎప్పుడు మొదలుపెడతారు. హీరోయిన్, సంగీత దర్శకుడు ఎవరనేది త్వరలో వెల్లడిస్తారేమో?



## పరువాలతో కైపెక్కిస్తున్న ప్రియాంక జవాల్కర్

## 'వార్ 2' చూడలేదు.. 'కూలీ'కి వెళ్దామంటే ఓకే చెప్పాను



నారా రోహిత్ హీరోగా నటించిన 'సుందరకాండ' చిత్రం ఆగస్టు 27న రిలీజ్ కానుంది. ఈ క్రమంలో తన మూవీ ప్రమోషన్స్ కోసం ఆయన పలు ఇంటర్వ్యూలు ఇస్తున్నారు. కూలీ, వార్2 సినిమాలు చూశారా..? ఎలా ఉన్నాయంటూ ఆయన్ను ప్రశ్నించారు. ఈ సందర్భంలో రోహిత్ చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. ఎన్టీఆర్ సినిమా విడుదలైతే తప్పకుండా తన కుటుంబ సభ్యులతో పాటు టీడీపీ అభిమానులు చూస్తారు. అయితే, కొంత కాలంగా తారక్‌ను నందమూరి, నారా ఫ్యామిలీలు దూరంగానే ఉంచుతూ వస్తున్నాయి. వార్ 2 మూవీ విడుదల సమయంలో తారక్‌పై టీడీపీ ఎమ్మెల్యేనే భూతులతో విరుచుకుపడ్డాడు. అయితే, తాజాగా ఒక ఇంటర్వ్యూలో వార్2 సినిమా చూశారా అని 'నారా రోహిత్'ని ప్రశ్నించారు. అందుకు ఆయన ఇలా సమాధానం ఇచ్చారు. 'వార్ 2 సినిమా చూడలేదు. మా గ్యాంగ్ అంతా కూలీ సినిమా చూద్దాం అన్నారు. అప్పుడు నేనూ కూడా 'కూలీ' కోసమే వెళ్లాను. సినిమా అక్కడక్కడ నచ్చింది. ఓవరాల్‌గా పర్వాలేదు. వార్2 చూడలేదు. కానీ, సమయం దొరికితే తప్పకుండా చూస్తాను.' అని అన్నారు. అయితే, ఇక్కడ నారా రోహిత్‌ను నెటిజన్లు తప్పుబడుతున్నారు. మొదట కుటుంబ సభ్యుల సినిమాకు ప్రాధాన్యత ఇవ్వాలి కదా అంటూ ప్రశ్నిస్తున్నారు. తారక్‌తో తనకు మంచి స్నేహం ఉందని నారా రోహిత్ అన్నారు. ఎక్కడైనా తాము ఎదురైతే మంచిగానే మాట్లాడాతుమాన్నారు. కానీ, పెద్దగా ఫోన్స్‌లలో మాట్లాడుకోవడం వంటివి మాత్రం లేవన్నారు.

Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com